RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 26 అక్టోబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:123

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**జూబ్లీహిల్స్ (ప్రజా బలం ప్రతినిధి )** అక్టోబర్ 25 జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , టిపిసిసి తెలంగాణ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు.ప్రజల్లో విశేష ఉత్సాహం నెలకొంది. ఇంటింటికి చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు.. అలాగే నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పైన ఓటు వేసి వేయించి మన పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు.. కార్యకర్తలు. మహిళా నాయకులు.. పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



**ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్.**

## హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లో కాల్పుల కలకలం

**డీసీపీపై కత్తితో దాడికి యత్నించిన సెల్ ఫోన్ దొంగ**
**ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన డీసీపీ**
**దొంగలకు గాయాలు... ఆసుపత్రికి తరలింపు**




హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు దొంగలకు గాయాలయ్యాయి.

వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు.

ఈ క్రమంలో జరిగిన తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా... డీసీపీ, గన్ మెన్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో దొంగలు గాయపడి, పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీసీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు.

పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కార్మిక ఎన్నికలలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పై అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్.



హైద్రాబాద్ బాలానగర్ లోని MTAR Technologies Ltd కంపెనీ లో భారత రాష్ట్ర సమితి నుండి కార్మికుల గుర్తింపు యూనియన్ ఎన్నికలలో భారత ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పై గెలుపొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

MTAR కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి 359 మంది కార్మికులను పర్మనెంట్ చేసి, కార్మికులకు క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కార్మికులకు బేసిక్ ను 30% నుండి 50% కు పెంచడం జరిగిందని, అదేవిధంగా ఇప్పుడు తనపై నమ్మకం పెట్టుకొని గెలిపించిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, కంపెనీలో కార్మికులకు ఉన్న ఎలాంటి సమస్యనైనా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది .

ఈ కార్యక్రమంలో MTAR కంపెనీ BRTU యూనియన్ జనరల్ సెక్రటరీ మాయ రాజయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లు వెంకటేశ్వర రెడ్డి, సమ్మయ్య, రాయుడు యాదవ్ మరియు తదితరులు ఉన్నారు.

## గురుకులాలపై మంత్రి లక్ష్మణ్ సమీక్ష



సిద్దిపేట జిల్లా గురుకులాల లో ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్య తీసుకోవాలని మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు.

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో విద్యా, వసతి, శానిటేషన్, ఆరోగ్యం విషయం లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు.

శనివారం కలెక్టరేట్లోని స్టేట్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చదువే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతమైన విలువలను విద్యార్థులకు అందించాలనేదే ముఖ్య ఆశయంతో ఉన్నారని అన్నారు.

జిల్లాలోని గురుకులాల్లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు. గురుకులాల్లో మిగిలిన సీట్ల గూర్చి ఆరా తీశారు.

అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాల సమస్యలు గూర్చి పూర్తి సమాచారం తమకు అందించాలని అధికారులను ఆదేశించారు.

బెస్ట్ అవలెబుల్ స్కూల్ లలో పిల్లలు చదువు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ యూనిఫాం, బుక్స్, కాస్మోటిక్స్, ఆరోగ్య హాస్టల్ వసతి లో భోజన వసతి గూర్చి కల్పించాలి.తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చేర్చడం జరుగుతుందని వారికి వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్య, వసతి తో మంచి ఉన్నతమైన విలువలతో విద్యార్థులు గురుకులాల్లో విద్యను అందించాలన్నారు. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని, వంట గది గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి.జిల్లా కలెక్టర్ నుండి ఆయా సంక్షేమ శాఖల అధికారులందరూ గురుకులలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని అన్నారు.వికలాంగులకు సంక్షేమం కోసం ట్రై సైకిల్, పలు పరికరాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలి.పెండింగ్ బిల్లులు, మరియు గురుకులాల్లో మౌలికవసతుల గూర్చి సంబంధిత బడ్జెట్ అతి త్వరలో సాంక్షన్ చేపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ తో జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న మొగిలి సునీత







**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో శనివారంనాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి తెలంగాణా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత దత్తాత్రేయనగర్, సీతానగర్, షేక్‌పేట్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మమేకమయ్యాం.

ప్రజల్లో ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించి, నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి, నవీన్ యాదవ్ ని గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరాను.

నవీన్ యాదవ్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలతో మమేకమై ఉన్న యువ నాయకుడు. ఆయన బస్తీలలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుండి కృషి చేశారు. ప్రజల్లో విశ్వాసం, ఆప్యాయతలను గెలుచుకున్న నాయకుడు. ఇలాంటి యువతే రేపటి తెలంగాణకు ఆశాకిరణం.

ప్రజల కోసం నిరంతరం సేవచేసే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడు.

సేవే నాయకత్వానికి మూలం.

యువత చేతుల్లోనే మార్పు ఉంది మార్పుకు మద్దతు ఇవ్వండి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించండి.అని మొగిలి సునీత అన్నారు.

# ప్రజాబలం

26 అక్టోబర్ 2025 ఆదివారం


## అప్పు చేసి పప్పుకూడు ? తెలుగు రాష్ట్రాల ప్రజల స్టైల్

తెలంగాణ?ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 11 ఏళ్లుపూర్తయింది. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ అప్పులు, కుప్పలు లేని రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలో అప్పుల భారం ఎక్కువగా ఉన్న తొలి స్థానాల్లో నిలిచాయి.ఏది కావాలన్నా ముందు అప్పు చేసెయ్ అన్నట్లుగా మారిపోయింది తెలుగు రాష్ట్రాల ప్రజల లైఫ్ స్టైల్. దేశంలోనే అత్యధికంగా అప్పులు చేస్తున్న ప్రజల్లో తెలుగు రాష్ట్రాల ప్రజల ముందున్నారు. 2020–21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో ఉన్నారు. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే లో ఈ విషయం వెల్లడి అయింది. ఏపీ 1వ స్థానం, తెలంగాణ 2వ స్థానాల్లో నిలిచాయి. అయితే, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్లో ఏపీ 92.3% తో రెండో స్థానంలో, కర్ణాటక 95.9% తో మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలోకి చేరారు. ఈ విధంగా, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉంది. సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే, ఓబీసీలులో 16.6% మంది అప్పుల ఊబిలో ఉంటే, గిరిజనులులో 11% మాత్రమే అప్పుల భారం తేలిందని నివేదిక పేర్కొంది. కుటుంబం పెద్దదైనా, చిన్నదైనా అప్పుల భారం వేరుగా ఉంటుంది. చిన్న కుటుంబాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి, పెద్ద కుటుంబాలపై అప్పుల ప్రభావం తక్కువగా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 31.8% మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి తక్కువ, 80.2% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 7.4% మందికే అప్పుల భారం ఉంది.హైదరాబాద్‌ను పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్‌కు పెద్దగా ప్రయోజనం కలగలేదు. తెలంగాణ మాత్రం హైదరాబాద్ రాజధాని కారణంగా భారీగా ఆదాయం పొందుతోంది. ఇక ఏపీ రాజధాని లేని రాష్ట్రంగానే మిగిలిపోయింది. అయితే 11 ఏళ్లలో పాలకులు రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో చేసిన అప్పులతో ఇప్పుడు రెండు రాష్ట్రా?టలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ఇదే సమయంలో తెలుగు ప్రజలు కూడా అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్నా అప్పులు కూడా పెరుగుతన్నాయి. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే ప్రకారం తెలుగు రాష్ట్రాలు దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలుగా మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2020?21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో చిక్కుకున్నట్లు నివేదిక చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది.ఏపీలో 15 ఏళ్లు పూర్తి చేసిన ప్రజలలో 92.3% మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. ఇది కర్ణాటక (95.9%) తర్వాత రెండవ ఉత్తమ స్థాయి. అయితే కర్ణాటకలో అప్పుల శాతం కేవలం 23.2% మాత్రమే ఉంది. అంటే, బ్యాంకింగ్ చేరిక పెరగడం అప్పు భారాన్ని తగ్గించలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. ఇక తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారు. దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో 14వ స్థానంలో ఉంది.దక్షిణ రాష్ట్రాల సగటు ప్రకారం 92.1% మంది జనాభా బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమయ్యారు. కానీ వారిలో 31.8% మంది అప్పుల బారిన పడినవారే. అంటే ఆర్థిక చేరికతోపాటు వడ్డీ ఆధారిత జీవనశైలి బలపడుతున్న సంకేతమిది. దీని విరుద్ధంగా ఈశాన్యరాష్ట్రాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. అక్కడ 80.2% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నప్పటికీ, అప్పుల శాతం కేవలం 7.4% మాత్రమే.సర్వే ప్రకారం.. బ్యాంకింగ్ చేరికలో పురుషులు (89.8%) ముందంజలో ఉండగా మహిళలు (84.5%) వెనుకబడ్డారు. మతపరంగా చూస్తే హిందువులలో 88.1% ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కలిగి ఉండగా, ముస్లింలు 80.8% వద్ద ఆగిపోయారు. ఈ వ్యత్యాసం సామాజిక ఆర్థిక అవగాహనలో, ఆదాయ అవకాశాల్లో ఉన్న అసమానతలను చూపుతోంది. అప్పుల విషయంలో ఓబీసీలు (16.6%) ప్రధానంగా బరువును మోస్తుండగా, గిరిజనులు (11%) తక్కువగా ఉన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ సేవల్ని విస్తృత పరిచాయి. యాప్స్ ద్వారా లోన్లు ఇస్తున్నాయి. బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థల మార్కెట్ తెలుగు రాష్ట్రాల్లో చాలా ఎక్కువ.చాలా ఈజీగా లోన్లు ఆఫర్ చేస్తూంటారు. అందుకే ఎక్కువ మంది కట్టగలమా లేదా అన్న ఆలోచన లేకుండా అప్పులు చేస్తున్నారు. చివరికి వారిని రుణాల ఊబిలోకి దింపుతోంది. నిజానికి ఇవన్నీ బ్యాంకుల అప్పుల లెక్కలే. ప్రైవేటు అప్పుల లెక్కలు రికార్డులకు రావు. అందుకే ఈ అప్పుల కన్నా చాలా ఎక్కువగా రుణభారం ప్రజలపై ఉంటుంది. ఉత్తరాదిలో .. బ్యాంకింగ్ ఇంక్లూజన్ తక్కువ కాబట్టి అక్కడి ప్రజల అప్పులు రికార్డుల్లోకి రాలేదు. అక్కడి ప్రజలు తెలుగు రాష్ట్రాల ప్రజల కన్నా ఇంకా ఎక్కువ అప్పుల భారంలో ఉంటారని సులువుగానే అర్థం చేసుకోవచ్చు.కుటుంబ పరిమాణం ఆధారంగా చూస్తే, పెద్ద కుటుంబాల కన్నా చిన్న కుటుంబాలపై అప్పుల ఒత్తిడి ఎక్కువగా ఉంది.ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వృద్ధి శుభ సూచకం అయినప్పటికీ, ఆర్థిక విద్య, పొదుపు సంస్కృతి లేకపోతే అది అప్పు భూతాన్ని తగ్గించలేదని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వాలు, బ్యాంకులు కలిపి పొదుపు, పెట్టుబడి దిశలో అవగాహన పెంచితేనే ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. లేకుంటే తెలుగు ప్రజల అప్పులు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు తో ఏపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ భేటి

### రెండు రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహం, కార్యకలాపాల సమన్వయం



**హైదరాబాద్ అక్టోబర్ 25 ((ప్రజాబలం ప్రతినిధి )** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నేడు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహం, కార్యకలాపాల సమన్వయం, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేలా చేపట్టే కార్యక్రమాలపై ఇద్దరు అధ్యక్షులు చర్చించారు. ఇరురాష్ట్రాల మధ్య సమన్వయంతో కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పార్టీని బలోపేతం చేసేలా, మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ను గౌరవప్రదంగా రిసీవ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. పీవీఎన్ మాధవ్ తో పాటు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బిజెపి ఆంధ్రప్రదేశ్ చీఫ్ స్పోక్ పర్సన్ జయప్రకాష్ కూడా రాష్ట్ర కార్యాలయానికి విచ్చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది.అనంతరం బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కార్యాలయానికి రావడం సంతోషంగా ఉందన్నారు..గతంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం నిర్మాణం, గృహప్రవేశం వంటి పనుల్లో పాల్గొన్న అనుభవం నాకుంది.పూర్వంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, పార్టీ జాతీయ కార్యదర్శి గా పనిచేశాను.ఆ సమయంలో ఈ కార్యాలయం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనలు మరియు ఇతర కార్యకలాపాలు నిర్వహించిన అనుభవం నాకుంది.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయానికి రావడం హోమ్ కమింగ్ అనుభవం ఇస్తోంది.తెలంగాణ రాష్ట్రానికి బిజెపి అధ్యక్షుడిగా రాంచందర్ రావు నియామకం కావడం మేం అదృష్టంగా, ఆనందంగా భావిస్తూ.. వారికి శుభకాంక్షలు తెలియజేస్తున్నాం.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు తెలుగు ప్రజలకు రెండు కళ్లలాంటివి. రెండు ప్రాంతాల అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు.రాంచందర్ రావు కు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక మంది మిత్రులు ఉన్నారు.ఆయన పూర్వంలో బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పాల్గొని, శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అనేక పరిచయాలు ఏర్పరచుకున్నారు.మేం ఈ ప్రాంతంలో కూడా పార్టీ నిర్మాణంలో, కార్యక్రమాల్లో పనిచేశాం. మా నాన్న, పీవీ చలపతి రావు, ఉమ్మడి రాష్ట్రానికి బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. వారికి ఈ ప్రాంతంతో మంచి అనుబంధం ఉంది.ఈరోజు తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి అనేక అంశాలపై చర్చించడం జరిగింది.రెండు రాష్ట్రాలకు సంబంధించిన అనేక పనులు, పార్టీకి సంబంధించిన సంస్థాగత అంశాల్లో సమన్వయంతో కలిసి పని చేస్తాం.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి విజయం సాధించడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు..తెలుగు ప్రజల సంక్షేమం, వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తాం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ నడుస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీ అభివృద్ధిపథంలో దూసుకెళ్తోందన్నారు.ఉత్తరాంధ్ర, విశాఖపట్నం కేంద్రంగా, ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా అమరావతి, రాయలసీమ %–% ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది.ఒక సంవత్సరంలోనే ఆంధ్రప్రదేశ్‌కు ఊహించని విధంగా రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులు రావడం, అనేక ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగడం జరిగింది.ఏపీ భవిష్యత్తును మలుపుతిప్పేలా సుమారు 15 బిలియన్ డాలర్స్ ఇన్వెస్ట్‌మెంట్ తో విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అలాగే, దేశంలోనే అతిపెద్ద ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది, దీన్నిబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారుతోంది.ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ ఇన్వెస్ట్మెంట్స్ రావడంలో కేంద్ర ప్రభుత్వ సహకారం ప్రధానమైంది. ముఖ్యంగా, ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆ అవకాశాలన్నింటిని అందిపుచ్చుకొని ముందుకువెళ్తోంది. అదేవిధంగా దేశంలోనే అతిపెద్ద రెన్యువల్ ఎనర్జీ %–% గ్రీన్ హైడ్రోజన్ హబ్ రూ. 1.80 లక్షల కోట్లతో %చీూజ% ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ప్రారంభమైంది.

## జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కాంగ్రెస్ మోసాలకు ప్రజలు చెక్ పెట్టాలి: కేటీఆర్









రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని ఆయన మండిపడ్డారు.

కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయని కేటీఆర్ గుర్తుచేశారు. “20 వేల లీటర్ల వరకు ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5కే భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశాం. ప్రాపర్టీ ట్యాక్స్‌ను కూడా తీసేశాం. పేదలను కడుపులో పెట్టుకొని కేసీఆర్ చూసుకున్నారు. షేక్‌పేటలో పెద్ద ఫ్లైఓవర్‌ను నిర్మించాం. జీహెచ్ఎంసీలో, హైదరాబాద్‌లో ప్రతి ఎన్నికలోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేశారు” అని ఆయన వివరించారు.

ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. “మేం మోసపోయాం... కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అరచేతిలో స్వర్గం చూపిస్తే ఊళ్లలో కొందరు మోసపోయారు. అందుకే గ్రామాల నుంచి రైతులు, ప్రజలు వచ్చి జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని చెబుతున్నారు” అని ఆయన అన్నారు.

మేనిఫెస్టోను రాజకీయ పార్టీలకు పవిత్ర గ్రంథంగా భావించకుండా, కేవలం గ్యారెంటీ కార్డులు అని ఇంటింటికి పంచారని కేటీఆర్ విమర్శించారు. “18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు రూ.2500 ఇస్తామని చెప్పారు. యువతులకు స్కూటీలు, పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇస్తాం అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఇచ్చిన పెన్షనే ఇప్పుడు కూడా ఇస్తున్నారు. రెండేళ్లలో రేవంత్ ఒక్క ఇటుక పెట్టలేదు, ఒక కొత్త పునాది లేదు. తెల్లారు లేస్తే మైకు పట్టుకొని కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్‌లో కొత్తగా ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు” అని ధ్వజమెత్తారు.

“ఏదైనా అడిగితే ఫ్రీ బస్సు ఇచ్చాం కదా అని చెబుతున్నారు. ఆడవాళ్లకు ఫ్రీ ఇస్తున్నారు... మగవాళ్లకు డబుల్ రేటు పెట్టారు. కుడిచేత్తో ఇచ్చి ఎడమచేత్తో తీసుకుంటున్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే బాకీ కార్డు చూపించి ప్రజలు హామీ గురించి ప్రశ్నించాలి” అని కేటీఆర్ కోరారు. ఒక్కొక్క మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇప్పటి వరకు రూ.60 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.48 వేలు, రైతులకు రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని ఆయన లెక్కలు చెప్పారు.

బీసీలకు రిజర్వేషన్లు, దళితులకు కాంట్రాక్టుల్లో వాటా ఇస్తామన్నారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు ఏ వర్గాన్ని వారు వదల్లేదు. రూ.4 వేల కోట్ల బడ్జెట్ పెడతానని ముస్లింలను మోసం చేశారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే చిన్న షాక్ ఇవ్వాల్సిందే... లేదంటే వాళ్లు దారికి రారు. “పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే... మేం ఏం చేయకపోయినా... మోసం చేసినా మాకే ఓటేస్తున్నారని వాళ్లు భావిస్తారు. ఇన్ని రకాలుగా మోసం చేసినా... మళ్లీ మాకే ఓటేస్తున్నారంటే మేమే కరెక్ట్ అని వాళ్లు అనుకుంటారు” అని కేటీఆర్ హెచ్చరించారు. హైదరాబాద్ వ్యాప్తంగా వారికి ఒక్క సీటు కూడా రాలేదని గుర్తుచేశారు.

తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారని, జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఆయన కోరారు. “మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం” అని ఆయన పిలుపునిచ్చారు.

# ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

విజయవాడ, అక్టోబరు 25, ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆపై ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్ మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూప ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోం లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారు

మంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది

# శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు







**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 25** పేద ప్రజల మేలు కోసం చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శనివారం సనత్ నగర్ లోని ఆదిత్య నగర్ కమిటీ హాల్ లో శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదరికం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్యం పొందలేకపోతున్నారని చెప్పారు. స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. శ్రీ మాతా సేవా సమితి ధాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, సేవా సమితి అధ్యక్షురాలు కుసుమ విజయ, నాయకులు రాజేష్ ముదిరాజ్, షాబాద్ శ్రీనివాస్, సమితి సభ్యులు రమాదేవి, శోభ, రాధిక, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ

గుంటూరు, అక్టోబరు 25, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు తగ్గి.. ప్రభుత్వ స్థలాలు పూర్తిగా రక్షించబడతాయి.

## 12 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు

అమరావతి, అక్టోబరు 25, నగరం నడిబొడ్డున కంటే.. నగర శివారులలో సువిశాల ప్రాంతంలో ఇల్లు కట్టుకునేందుకే ఎక్కువ మంది ఇష్టపడతారు. ఎందుకంటే నగరంలో కాలుష్యం.. ట్రాఫిక్ ఇబ్బందులు.. ఇతరత్రా సమస్యలు ఉంటాయి. అయితే అలాగని నగర శివారు ప్రాంతం కూడా ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకం ఉంటుంది. కానీ ఇప్పటికే ఉన్న నగరం నడిబొడ్డున ఉండే సమస్యలు.. నగర శివారు ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడు ఉండవు. ఎందుకంటే పక్కా ప్రణాళికతోనే మనం ఇల్లు కట్టుకుంటాం కాబట్టి. ఇప్పుడు అమరావతి పరిస్థితి అదే. ప్రపంచ నగరాల్లోనే హైదరాబాద్ కు గుర్తింపు ఉంది. కానీ ఆ నగరానికి ఆక్రమణలు, మూసీ నది ప్రక్షాళనలు వంటి సమస్యలు ఉన్నాయి. వాటికే లక్ష కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా. కానీ అదే లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో అమరావతి నిర్మాణం జరుగుతోంది. అది కూడా వందేళ్ళ ముందుచూపు ప్రణాళికతో. కాదనలేని సత్యం కూడా. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మితం అయితే భారతదేశంలో అది గుర్తింపు గల నగరంగా మిగులుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదుఅమరావతి రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు ఆలోచన కూడా. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు లక్ష్యానికి అడ్డుపడలేదు. ఎందుకంటే మూడు రాజధానులను ప్రకటించారే కానీ.. విశాఖలో పాలన రాజధానిగా అడుగుపెట్టలేకపోయారు. ఓ 500 కోట్ల రూపాయలతో రుషికొండను గుండు కొట్టించి భారీ భవంతులు నిర్మించారు. కానీ రివర్స్ టెండరింగ్ పేరుతో అమరావతి నిర్మాణ పనులు తానే ప్రారంభించి ఉంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు వచ్చి ఉండేవి కాదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఒక వాదనలు వినిపిస్తున్నారు. రాజధానికి ఇన్ని భవనాలు అవసరమా? ఏదో విజయవాడ, గుంటూరు మధ్య పాలనకు అవసరమైన భవనాలు నిర్మిస్తే అదే అమరావతి అవుతుంది కదా అనే తన మనసులో ఉన్న మాటను సైతం బయట పెట్టారు. అయితే ఎవరి వాదన వారిది. కానీ ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మించడం మాత్రం సత్యం. దానిని కేంద్రం ఈనెల 28న ఆవిష్కృతం చేయనుంది.అమరావతిలో ఉద్దండ రాయిని పాలెం లో సీడ్ యాక్సిస్ రోడ్ లో 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపనలు జరగనున్నాయి. అయితే ఇప్పటివరకు జరిగిన పనులు.. జరగబోతున్న పనులను గ్రాఫిక్స్ గా చూపించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మునిగిపోయిన నగరం.. మునగబోతున్న ప్రాంతం.. భవిష్యత్తులో వరద బాధిత ప్రాంతం.. ఇలా ఎన్నెన్నో కట్టు కథలు.. కల్పిత కథనాలు అమరావతి చుట్టూ తిరిగాయి. అవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అభిమానించి.. జగన్మోహన్ రెడ్డికి జై కొట్టే వారికి రుచిస్తాయి. మిగతా వారికి ఎంత మాత్రం కాదు. అయితే 28న కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో జరిగే శంకుస్థాపనలు దేశాన్ని అమరావతి వైపు చూసేలా చేస్తాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు తప్పించి. ఎందుకంటే వారికి ఇది కంటగింపు. ఎంత మాత్రం రుచించని పని. అయితే వారు ఎన్ని అనుకున్నా 2028 ద్వితీయార్థానికి అమరావతి తుది రూపం రావడం ఖాయం.

# బాలయ్య ఒంటరి



అనంతపురం, అక్టోబరు 25, నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు.

సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు.

కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో ప్రైవేట్ వ్యాపారం

కర్నూలు, అక్టోబరు 25, తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి, కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలు ఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని ట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్ డయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి.ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్ను మినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తాయి.తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ దయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి. అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.

ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ-కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. నాగాలాండ్, సిక్కింలో రిజిస్టర్ అయిన కారణంగా.. తమ బస్సుకు ఆల్ ఇండియా పర్మిట్ ఉందని చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ, ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి.

అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగిన దర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో ఉన్న బస్సులు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారిపై రిజిస్టర్ అయి ఉంటాయి. కానీ వాటి నిజమైన ఓనర్లు మాత్రం ఏపీ, తెలంగాణలో ఉండే కంపెనీలే. లీజు పేరుతో బస్సులను తిప్పుతాయి. ఇలా జరగడం వల్ల చాలా రాష్ట్రాలు పన్ను ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అంతకుమించి ఫిట్‌నెస్ లేని బస్సులను నిబంధనలు పాటించకుండా నడపడం వల్ల.. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కొన్ని రోడ్డు ప్రమాదాల్లో బస్సు ఏ రాష్ట్రానికి చెందిందో గుర్తించడమే కష్టం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# వీఆర్వో, వీఆర్ఎ ను సస్పెండ్ చేసిన కలెక్టర్

ఒంగోలు ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు, తొర్రగుడిపాడు గ్రామాల్లో శుక్రవారం వరద నీటిలో విద్యార్థి గల్లంతైన ఘటనపై జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వీఆర్వో, వీఆర్ఎలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాద స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

విశాఖపట్టణం, అక్టోబరు 25, ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్‌లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్‌కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్‌వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్‌గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మెటా సంస్థకు గతంలో విశాఖలోని రుషికొండ ఐటీ హిల్స్‌లో ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం దాదాపు 20 ఎకరాల భూమిని కేటాయించారు. మెటా కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు వస్తే.. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖకు రూ. లక్ష కోట్లు పెట్టుబడిని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం అదానీ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ కోసం కూడా భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు జనవరిలో పర్యావరణ అనుమతి లభించింది. దీని ద్వారా దాదాపు రూ. 20,000 కోట్ల పెట్టుబడి రావొచ్చని అంచనా.మరోవైపు ప్రముఖ ఐటీ సంస్థలు కూడా విశాఖకు క్యూ కడుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంది. మరోవైపు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు కూడా వేగం పుంజుకున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పనులను పూర్తి చేయనున్నారు. అలాగే పలు టూరిజం, హోటల్స్ రాకతో విజయనగరంలోనూ రియల్ బూమ్ పెరుగుతోంది. ఇక అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డ్రగ్ పార్కు, ఫార్మా కంపెనీలు వస్తూ ఉండటంతో అక్కడ కూడా రియల్ ఎస్టేట్ పుంజుకున్నట్లు రియాల్టీ రంగ నిపుణులు చెప్తున్నారు.మరోవైపు ఏపీకి వచ్చే పెట్టుబడులలో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్తూ ఉండటంతో ఆ జిల్లాల్లో రియల్ ఎస్టే?ట్ పుంజుకుంది. ఇక విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రకటన తర్వాత ఇది మరింత పెరిగిందని సమాచారం. దీనికి తోడు కేంద్రం నిర్మాణ రంగ సామాగ్రి మీద జీఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో.. నిర్మాణ వ్యయం కూడా తగ్గుతోంది. దీంతో నిర్మాణాల్లోనూ వేగం పెరుగుతోంది. మొత్తంగా ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలతోఅనకాపల్లి జిల్లా నక్కపల్లి నుంచి విశాఖపట్నం, విజయనగరం మీదుగా, శ్రీకాకుళం జిల్లా వరకు రియల్ ఎస్టేట్ బూమ్ నెలకొందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు పెరుగుతున్నాయని.. వచ్చే రోజుల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నాయి.

# హడావిడాతో సరా...

కర్నూలు, అక్టోబరు 25, కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మరణించారు. కారణం ఏమిటి.. ఎలా జరిగింది అన్నది పక్కన పెడితే .. అది ప్రమాదం. ప్రమాదాల్ని ఎవరూ ఆపలేరు. ఆ.. ఏం జరుగుతుందిలే అన్న నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయి. కానీ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వీలైనంతగా ప్రాణనష్టం తగ్గడానికి తగ్గ మార్పు, చేర్పులు ఉండాలి. రూల్స్ కఠినంగా పాటించాలి. కానీ అలాంటివేమీ మన దగ్గర ఉండవు. ప్రమాదం జరిగ్గానే బస్సుల్లో ఈ ఉల్లంఘనలు ఉన్నాయని మొత్తం ట్రావెల్స్ మీద మీడియా విషం చిమ్మేస్తుంది. అంతా అవినీతేనని తేల్చేస్తారు. అప్పటికప్పుడు అధికారులు కూడా కొంత హడావుడి చేస్తారు.కానీ పరిస్థితుల్లో మార్పు మార్పు రాదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేయడం వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది.ఆ .. ఏం జరుగుతుందిలే అని అనుకునే నిర్లక్ష్యం అన్ని చోట్లా పేరుకుపోయింది. ప్రతి చిన్న విషయాన్ని సీరియస్ గా తీసుకుని పని చేయాల్సిన రంగాల్లో రోజూ చూసే జాగ్రత్తలే కదా ఈ రోజు చూడకపోతే ఏమవుతుందని అనుకుంటారు. అలా జాతీయ రహదారులపై డ్రైవింగ్ చేసే.. ముఖ్యంగా ఈ హైస్పీడ్ బస్సుల్ని డ్రైవ్ చేసే వాళ్లు కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే ప్రైవేటు బస్సు ప్రమాదాలు అదే పనిగా జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో చాలా వరకూ ప్రమాదాల్లో ప్రయాణికులు బయటపడుతున్నారు. కర్నూలు ప్రమాదం నుంచి మాత్రం సగం మంది మాత్రమే బయటపడ్డారు.కార్ల ప్రమాదాల్లో ప్రాణాలు ఎక్కువగా పోతున్నాయని.. ఆలోచించి ఎయిర్ బ్యాగ్స్ వ్యవస్థను తీసుకు వచ్చారు. ఎయిర్ బ్యాగ్స్ వల్ల భారీ ప్రమాదాలు జరిగినా ప్రాణాలు నిలబడుతున్నాయి. అందుకే చిన్న కార్లలోనూ అన్ని సీట్లకూ ఎయిర్ బ్యాగ్స్ ఉండాలనే రూల్ తీసుకు వచ్చారు. ప్రైవేటు బస్సుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్తలు, సేఫ్టీ రూల్స్ పెట్టాల్సి ఉంది. అన్నింటి కంటే ముఖ్యంగా .. బస్సు సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే పారిపోవడం కాకుండా.. చివరి ప్రయాణికుడ్ని కూడా రక్షించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంది. పారిపోతే ఎక్కడికిపోయినా పట్టుకొస్తారు. అదే అక్కడే ఉండి రక్షిస్తే కాస్త మానవత్వమైనా ఉందనుకుంటారు.జాగ్రత్తలు తీసుకుని ఇక ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తామని రాజకీయ నేతలు, అధికారులు చెబుతూ ఉంటారు. కానీ అది వారి వల్ల కాదు. ఎందుకంటే యాక్సిడెంట్స్ చెప్పి రావు. ఎంత గొప్ప డ్రైవర్ అయినా..ఆయన తప్పు లేకపోయినా ప్రమాదానికి గురికావొచ్చు. రోడ్డుపై జరిగే ప్రమాదాల్లో ఇతరుల తప్పిదాల వల్లే ఎక్కువ మంది ప్రమాదాలకు గురువుతూంటారు. అందుకే వాటిని ఆపలేరు? కానీ ఇలాంటివి జరిగినప్పుడు.. శవాలపై పేలాలు ఏరుకున్నట్లుగా హడావుడి చేయకుండా.. మెల్లగా వ్యవస్థను మార్పుచేసేలా ప్రయత్నించాలి. సేఫ్టీ నార్మ్స్ పెంచాలి. ప్రయాణికులకు.. బస్సు సిబ్బందికి అవగాహన పెంచాలి. యజమానులకు బాధ్యత నేర్పాలి. అప్పుడే మెల్లగా మార్పు సాధ్యమవుతుంది.

# ఆ అవినీతి అధికారి ఆదాయం చూస్తే....

భోపాల్, అక్టోబరు 25, (న్యూస్ పల్స్) లంచాలు తీసుకోవడంపై ప్రభుత్వం ఎన్నో రకాలుగా చర్యలు తీసుకుంటున్నా.. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ తీరు మార్చుకోవడం లేదు. ఏదోరకంగా కొన్ని పనులు పూర్తి చేయడానికి లంచంగా డబ్బు రూపంలో, వస్తువుల రూపంలో తీసుకుంటూ ఉన్నారు. అలా కోట్ల రూపాయల సంపాదిస్తున్నారు. ఇటీవల సిబిఐ జరిపిన దాడుల్లో ఓ పి డబ్ల్యు డి రిటైర్డ్ డైరెక్టర్ ఆస్తులు చూసి అధికారులు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా చర్చ నియాంశంగా మారింది. అతని కి కోట్ల రూపాయల ఆస్తులు మాత్రమే కాకుండా 17 టన్నుల తేనె, వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ వంటివి బయటపడ్డాయిమధ్యప్రదేశ్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ గా పనిచేసిన గోవిందు ప్రసాద్ మెహ్రా అవినీతి భాగవతం తెలిసి దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి కృచేసింది. కొంతమంది ఈయన ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టారనే ఆరోపణలతో ఫిర్యాదులు చేశారు. దీంతో మధ్యప్రదేశ్ లోకయుక్త అధికారులు భోపాల్, నర్మదాపురం జిల్లాల్లో మెహ్రాకు సంబంధించిన నివాసాలు, వ్యాపార కార్యకలాపాలపై ఏకకాలంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో అతని కి సంబంధించిన వ్యాపారాలు, ఇళ్ల నుంచి రూ. 36 లక్షల కు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2.6 కిలోల బంగారం పట్టుకున్నారు. 5.5 కిలోల వెండిని గుర్తించారు. అయితే స్థిరాస్తులు లెక్కలేనని ఉన్నాయి. జీవిత బీమా పాలసీలు, షేర్ సర్టిఫికెట్లు లభించాయి. ఒక నివాసంలో రూ. 56 లక్షల విలువైన ఫిక్సిడ్ డిపాజిట లు లభించాయి. అలాగే ఫోర్డ్ ఎండీవర్, స్కోడా స్లావియా, కియా సోనెట్, మారుతి సియాజ్ వంటి లగ్జరీ కార్లను గుర్తించారు.అయితే వీటన్నిటికంటే ఆశ్చర్యకరమైన ఆస్తులను కనుగొన్నారు. అతనికి బనీప్త్రజీణజూనీనీతీ తాలూకా సైనీ అనే గ్రామంలో వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ ను నిర్మించారు. ఈ ఫామ్ హౌస్ లో 32 కాటేజీలు ఉన్నాయి. వీటి మధ్య కృత్రిమంగా నిర్మించిన చెరువు ఉంది. దీనిని రిసార్టుగా మార్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే వ్యవసాయ ఉపకరణాలు, కృతిమంగా నీటి కొలనులు ఏర్పాటు చేశారు. ఆరు ట్రాక్టర్లు, చేపల పెంపకం చెరువులు వంటివి ఉన్నాయి. వీటన్నింటికీ మించి 17వేల కిలోల తేనె నిల్వలు లభించాయి. మెహ్రా తేనెటీగల పెంపకం వ్యాపారంలో ఉన్నారని అనడానికి ఇదే నిదర్శనం. అలాగే భోపాల్లోని గోవిందపురం పారిశ్రామిక ప్రాంతంలో పివిసి పైపుల తయారీ కర్మాగారం కూడా గుర్తించారు.మెహ్రా అధికారిగా ఉన్నప్పుడు కొన్ని ఆస్తులను తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద బినామీ ఆస్తులుగా కూడబెట్టినట్లు గుర్తించారు. ఈయన 1984 బ్యాచ్ సివిల్ ఇంజనీర్. 2024 ఫిబ్రవరిలో చీఫ్ ఇంజనీర్ గా ఉన్న సమయంలో పదవీ విరమణ చేశారు. ఒక అధికారి ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతోంది.

# జగన్ పై చర్యలు తీసుకుంటారా...

విజయవాడ, అక్టోబరు 25, సెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్ రెడ్డి అసెంబ్లీని కించ పరిచారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చారని అడ్డగోలుగా మాట్లాడారు.స్పీకర్ నుంచి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ మధ్య నర్సీపట్నం వెళ్లినప్పుడూ స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆయన ఇలా మాట్లాడటం అసెంబ్లీని కించ పర్చడమేనని కూటమి నేతలు వరుసగా తెరపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండానే కించ పరిచారు.. ఇప్పుడు ఆయనకు సంబంధం లేకుండా అసెంబ్లి జరుగుతున్నా.. అదే పని చేశారు. ఇదంతా కూటమి నేతలు ఎందుకు చెప్పుకుంటున్నారు?. ఆయనపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నారా? తీసుకుంటామని బెదిరిస్తున్నారా?ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా కరణం బలరాం.. అసెంబ్లీకి సంబంధం లేని కార్యక్రమంలో ఎక్కడో బయట.. స్పీకర్ గా ఉన్న సురేశ్ రెడ్డిపై విమర్శలు చేశారు. కరణం బలరాంపై అప్పటికే పగ పెంచుకున్న వైఎస్ అండ్ కో.. ఆయనను ఎలాగైనా శిక్షించాలనుకున్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి దూకుడుగా మాట్లాడటం ఇష్టం లేక ..ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి దాన్ని కారణం చేసుకున్నారు. బయట అసెంబ్లీని కించపరిచారని.. చర్యలు తీసేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి అంత కంటే ఎక్కువగా మాట్లాడుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై జగన్ అసభ్యంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో బాలకృష్ణ గురించి అనుచితంగా మాట్లాడారు. బాలకృష్ణ తాగి వచ్చారన్నదానికి ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో బయట పెట్టాల్సింది. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడానికే జగన్ రెడ్డి కుట్రపూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయితే జగన్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి కూటమికి ధైర్యం ఉండదు. పెద్దగా అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాని ఆయన .. రాళ్లేస్తున్నారు.జగన్ పై చర్యలు తీసుకోవాలంటే సస్పెన్షన్ ఒక్కటే మార్గం కాదు.. అనర్హతా వేటు కూడా వేయవచ్చు. మరో ఇరవై రోజుల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే ఆయన అరవై రోజుల కోటా పూర్తవుతుంది. అప్పుడు అనర్హతా వేటువేయవచ్చనని డిప్యూటీ స్పీకర్ చెబుతున్నారు. అప్పుడైనా ఆ నిర్ణయం తీసుకుంటారో లేదో చెప్పడం కష్టం కానీ.. ఏ చర్యలు తీసుకోకుండా ఇలా.. జగన్ కించపరిచాడని.. అవమానించాడని మాట్లాడుతూ పోతే ఆయన ఇంకా మాట్లాడుతూనే ఉంటారు. ప్రజలు కూడా అలవాటుపడిపోతారు.

# లాలూ రాజకీయాన్ని తట్టుకోలేకపోయిన రాహుల్ !

పాట్నా అక్టోబరు 25, (న్యూస్ పల్స్) బీహార్‌లో ఆలూ ఉన్నంత కాలం లాలూ ఉంటాడని గతంలో తన హవా బీభత్సంగా సాగుతున్నప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ అనేవారు. ఇప్పుడు ఆయన హవా తగ్గిపోయినా ..అనారోగ్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా తన హవా మాత్రం అలాగే కొనసాగిస్తున్నారు. బీహార్ లో కాంగ్రెస్ ను చాలా సింపుల్ గా దారిలోకి తెచ్చారు.కాంగ్రెస్, ఆర్జేడీ,కమ్యూనిస్టులతో పాటు వీఐపీ అనే మరో పార్టీతో కలిసి ఇండీ కూటమి ఉంది. ఈ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటించాలని అనుకున్నారు.కానీ కాంగ్రెస్ నేతలు అడ్డుపడ్డారు. అలా ఎలాప్రకటిస్తారని బెట్టు చేశారు. మాకు భారీగా సీట్లు కావాలని పట్టుబట్టారు. కానీ లాలూ యాదవ్ చాలా సింపుల్ గా డీల్ చేశారు. ఎంతలా అంటే.. వెంటనే బీహార్ కు అశోక్ గెహ్లాట్ ను పంపించారు. సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటింపచేశారు. ఉపముఖ్యమంత్రిగా వీఐపీ పార్టీ నేతను ప్రకటించారు. అంటే కాంగ్రెస్ కు డిప్యూటీ సీఎం కూడా లేదన్నమాట.రెండో డిప్యూటీ సీఎం ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని గెహ్లాట్ కవర్ చేసుకున్నారు. కూటమిలో సీట్ల సర్దుబాటు ఆలస్యం కావడం తమ సీట్లను తాము ప్రకటించుకుని.. తమ అభ్యర్థుల్ని కూడా ఆర్జేడీ ఇతర పార్టీలు ప్రకటించుకుని నామినేషన్లు వేశారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీట్లు ఇస్తే అందులో నామినేషన్లు వేయాల్సి వచ్చింది. ఐదారు చోట్ల కాంగ్రెస్ తో పాటు ఆర్జేడీ సభ్యులు కూడా పోటీ పడుతున్నారు.

# కవిత బ్యాక్ స్టెప్



హైదరాబాద్, అక్టోబరు 25, ఇటీవల కాలంలో తరచూ ఏదో విషయం మీద మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు కల్వకుంట్ల కవిత. కెసిఆర్ కుమార్తె ట్యాగ్ లైన్ తో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. ఇప్పుడు ఏకంగా సొంతంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట ద్వారా ప్రజలతో మమేకం అవ్వడానికి ఆరాటపడుతున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ఆమె అడుగులు వేస్తున్నారు. జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు ప్రకటించారు.కవిత చెప్పినట్టుగా జాగృతి అనేది రాజకీయ సంస్థ కాదు. రాజకీయ పార్టీ అంతకంటే కాదు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి ఆధ్వర్యంలోనే కవిత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత జాగృతి విషయంలో కవిత అంత వేగంగా అడుగులు వేయలేకపోయారు. అన్నిటికంటే ముఖ్యంగా జాగృతి కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించలేకపోయారు. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచిన తర్వాత అప్పటివరకు జాగృతిలో పనిచేసినవారు తమకు ఎదుగుదల లేక ఇతర వ్యాపకాలు చూసుకున్నారు. గులాబీ పార్టీలో విభేదాలు రావడంతో కవిత తన దారి తాను చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లోగానే గులాబీ పార్టీ ఆమెను బయటకు పంపించింది. దీంతో గులాబీ పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవిని కూడా ఆమె వద్దనుకున్నారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామాను పంపించారు. అయితే ఇంతవరకు స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదించలేదు.రాజకీయంగా సొంతంగా అడుగులు వేయాలని కవిత ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. జాగృతి జనం బాట పేరుతో ఆమె ఒక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ నేపథ్యంలో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టే విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. " జాగృతి పార్టీగా మారడం పెద్ద విషయం కాదు. పక్క రాష్ట్రమైన ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ప్రజలకు మంచి చేయాలి అనుకుంటే పార్టీ ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు కోరుకుంటే పార్టీ వస్తుంది. అందులో పెద్దగా ఇబ్బంది లేదని" కవిత వ్యాఖ్యానించారు. మొన్నటిదాకా రాజకీయ పార్టీ పెడతానని కవిత పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ గురించి ఈ తరహాలో మాట్లాడుతున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే కవితకు రాజకీయ పార్టీ పెట్టే ఉద్దేశం లేనట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఒక మహిళగా, మాజీ ముఖ్యమంత్రి కుమార్తెగా షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని పెట్టారు. ఆ తర్వాత ఆ పార్టీని కాంగ్రెస్లో కలిపేశారు. షర్మిల ఉదంతం కళ్ళ ముందు కనిపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఏర్పాటు విషయంలో కవిత వెనకడుగు వేసినట్టు తెలుస్తోంది. అలాంటప్పుడు జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ఈ పొలిటికల్ స్టేట్మెంట్లు ఎందుకో అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయ పార్టీని నడపాలంటే భారీగా డబ్బు అవసరం పడుతుందని.. ఇప్పటికిప్పుడు అంత ఖర్చు పెట్టుకునే స్థాయి కవితకు లేదు కాబట్టే ఈ నిర్ణయం తీసుకొని ఉంటారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

# అమెరికా టెక్నాలజీ దొంగతనానికి చైనా, రష్యా ఎంత పెద్ద ప్లాన్

న్యూయార్క్ అక్టోబరు 25, (న్యూస్ పల్స్) పెళ్లంటే నచ్చి చేసుకునే వేడుక. పిల్లలు అంటే మోయాలనిపించే బరువు.. అందువల్లే మన దేశంలో వివాహ వ్యవస్థ ఇంత బలంగా ఉంది. బయట ప్రపంచంలో వివాహ వ్యవస్థ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ.. మనదేశంలో కూడా విడాకులు పెరిగిపోతున్నప్పటికీ.. ఇప్పటికీ కూడా వివాహ వ్యవస్థ బలంగానే ఉంది. దీనికి కారణం మన సమాజం లో విలువలు ఉండడమే. అయితే ఇప్పుడు ఈ వివాహన్నే కొన్ని దేశాలు సీక్రెట్ ఆపరేషన్ కోసం ఉపయోగించుకుంటున్నాయి. శత్రువుల రహస్యాలు తెలుసుకోవాలంటే కొన్ని దేశాలు చిత్రచిత్రమైన పద్ధతులను అవలంబిస్తున్నాయి. శత్రుదేశాలలో పనిచేసే యుద్ధ రంగ నిపుణుల దగ్గర నుంచి రహస్యాలు సేకరించడానికి వలపు వలలు ప్రయోగించేవారు. అందమైన మహిళలను ఎరగా వేసి.. వారి ద్వారా రహస్యాలను తెలుసుకునేవారు. ప్రత్యర్థుల రహస్యాలను తెలుసుకోవడానికి కాలంతోపాటు అనేక కొత్త కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. అమ్మాయిలకు లొంగని వారిని డబ్బులు చూపించి తమ దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడు ఈ విధానాలు కూడా పాతదిగా మారిపోయాయి. ఎందుకంటే సాంకేతికతకు కొత్త అర్థం చెప్పే సిలికాన్ వ్యాలీ ప్రాంతంలో ఒక కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది. ఈ విధానానికి "సెక్స్ వార్ ఫేర్" అనే పేరు పెట్టారు. ఇది అక్కడి కంపెనీల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. వివిధ సంస్థల రహస్యాలను తెలుసుకోవడానికి చైనా, రష్యా వంటి దేశాలు దీనికి తెరలేపినట్టు తెలుస్తోంది.వలపు వలలో ముందుగా అందమైన అమ్మాయిలు తమ అందచందాలను ఎరగా వేస్తుంటారు. ఆ తర్వాత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కొందరైతే రహస్యాలతో పాటు డబ్బులు కూడా డిమాండ్ చేస్తుంటారు. ఆ తర్వాత వారు మాయమవుతారు. అందమైన అమ్మాయిలు టార్గెట్ ప్రజలతో కలిసి ఉన్నప్పుడు వాటిని వీడియో తీస్తారు. ఆ వీడియోలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా రహస్యాలను చెప్పాలని డిమాండ్ చేస్తారు. అయితే ఇతర ఆపరేషన్లు చేయడంలో చైనా, రష్యన్ ఆపరేటర్లు సిద్ధహస్తులు. అయితే ఇప్పుడు వలపువలలో సరికొత్త విధానాన్ని ఈ రెండు దేశాల ఆపరేటర్లు అనుసరిస్తున్నారు. వలపు వల విసరడం మాత్రమే కాదు.. ఆ మహిళలతో ఆ వ్యక్తులకు పెళ్ళి కూడా చేస్తున్నారు.. పిల్లలను కనేలా ప్రోత్సహిస్తున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా రహస్యాలు తెలుసుకుంటున్నారు. ఆ తర్వాత పిల్లల్ని వదిలేసి విడాకులు తీసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు.అమెరికన్ ఐటి నిపుణులను టార్గెట్ చేస్తూ చైనా, రష్యా ఇటువంటి విధానాలకు పాల్పడుతున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. చైనాలో పెట్టుబడి పెట్టే కంపెనీల అధిపతులు ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలని పా మిల్ కన్సల్టింగ్ చీఫ్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ జేమ్స్ మాల్వెనన్ హెచ్చరించాడు. ఈ తరహా మోసాన్ని తాను ఇటీవల స్వయంగా చూసినట్టు ప్రకటించాడు. అందమైన అమ్మాయిలనుంచి సోషల్ మీడియాలో అభ్యర్థనలు పెరిగిపోవడమే ఎందుకు నిదర్శనం అని అతను పేర్కొన్నాడు. అదే కాదు ఇటీవల కాలంలో వర్జీనియా ప్రాంతంలో ఓ వ్యాపార సమావేశం జరిగింది. ఆ సమావేశానికి అనుమతి లేకుండానే ఇద్దరు అందమైన చైనీస్ అమ్మాయిలు ప్రవేశించడానికి ప్రయత్నించారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది ముందుగానే గుర్తించి వారిని వెనక్కి పంపించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం వారి దగ్గర ఉండడాన్ని వ్యాపారస్తులు నమ్మలేకపోతున్నారు. ఇటీవల కాలంలో ఓ సున్నితమైన ప్రాజెక్టులో అమెరికా దేశానికి చెందిన స్పేస్ ఇంజనీర్ కు భాగస్వామ్యం ఉంది. అయితే అతడి నుంచి రహస్యాలు తెలుసుకోవడానికి ఓ రష్యన్ మహిళ అందచందాలను ఎరవేసింది. ఆ తర్వాత అతన్ని పెళ్లి చేసుకుంది.. చివరికి అసలు విషయం తెలియడంతో ఆమెకు అమెరికా సైంటిస్ట్ విడాకులు ఇచ్చాడు.

# గొడవలు లేకుండా ఉంటాయా కొండా కొత్త లాజిక్...

హైదరాబాద్, అక్టోబరు 25,ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య గొడవలు అనేవి సర్వ సాధారణంగా మారిపోయాయి. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అయితే బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. చివరికి క్షమాపణలతో ఆ అంకం ముగిసిపోయింది. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కొండా సురేఖ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.కొండా సురేఖ ఓ ఎస్ డి సుమంత్ ను అరెస్ట్ చేయడానికి ఏకంగా తెలంగాణ పోలీసులు ఆమె ఇంటికి వెళ్తే.. సురేఖ కుమార్తె సుస్మిత అడ్డగించారు. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్, ఇతర మంత్రులపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకానొక దశలో ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలోనే ఇదంతా జరిగిందని.. సుమంత్ ను ఎలా అదుపులోకి తీసుకుంటారని సుస్మిత ప్రశ్నించింది. మంత్రుల మధ్య విభేదాలు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఆయుధంగా మారాయి. దీంతో తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా భారత రాష్ట్ర సమితి విపరీతంగా నెగిటివ్ ప్రచారం చేసింది. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. పరిస్థితిని సద్దుమణిగించారు.ఇప్పుడిక కొండా సురేఖ నేరుగా రంగంలోకి వచ్చి.. ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పారు. అంతేకాదు కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు సర్వసాధారణమని.. దానిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని సురేఖ వివరించారు. ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ మరో విధంగా ప్రచారం చేస్తోంది. బీసీ మంత్రితో రేవంత్ క్షమాపణ చెప్పించుకున్నారని.. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చెబుతున్న ముఖ్యమంత్రి.. చివరికి ఆ సామాజిక వర్గంతోనే తనకు క్షమాపణ చెప్పించుకుంటున్నారని ఉల్టా ప్రచారాన్ని మొదలుపెట్టింది. కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై కొండా సురేఖను ఒక విధంగా విమర్శించిన ఆ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పగానే మరో విధంగా మాట్లాడుతోంది. ఏది ఏమైనప్పటికీ మంత్రుల మధ్య విభేదాలను గులాబీ పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంటున్నది.

**ఆ మంత్రులకు వార్నింగ్...**

కేబినెట్ సమావేశంలో ఎజెండా చర్చ ముగిసిన వెంటనే సీఎం రేవంత్ అధికారులను సమావేశం నుంచి బయటకు పంపించారు. తర్వాత మంత్రులతో సుమారు గంటన్నరపాటు అంతర్గతంగా చర్చించారు. ఈ సమయంలో మంత్రుల మధ్య విభేదాలు, ఎక్సైజ్ శాఖ వివాదం, కొండా సురేఖ?ఓఎస్డీ వ్యవహారం, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయివాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం నేపథ్యంలో జరిగిన పరిణామాలపై కూడా చర్చ జరిగింది. ఈ అంశాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యుల పేర్లు లాగడంపై ఒక మంత్రిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఇద్దరూ “తప్పు అర్థం వచ్చినందున తొందరపడ్డాం” అని చెప్పినట్లు సమాచారం.సీఎం హెచ్చరికల తర్వాతే కొండా సురేఖ రాత్రి జరిగిన మీడియాతో మాట్లాడారు. “నా కుమార్తె వ్యాఖ్యల వల్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి బాధ కలిగితే క్షమించండి” అని తెలిపారు.

ఇదే సంఘటనపై జూపల్లి కృష్ణారావు కూడా “రిజ్వీ వీఆర్ఎస్‌కి నేను పంపిన లేఖతో ఎలాంటి సంబంధం లేదు” అంటూ కేటీఆర్ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాలతో కొంతకాలంగా కొనసాగుతున్న మంత్రుల మధ్య ఉద్రిక్తతలు కొంత సమసిపోయినట్లే. తదుపరి ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ప్రభావం, బీసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న చట్టపరమైన అంశాలు చర్చించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని సమష్టిగా రూపొందించాలని సీఎం సూచించినట్లు తెలిసింది.మొత్తంగా మంత్రుల వ్యవహార శైలిపై సీఎం రేవంత్ ఇచ్చిన కఠిన సందేశం ప్రభుత్వం అంతర్గత సమన్వయాన్ని పునరుద్ధరించేందుకు ప్రారంభమైన చర్యగా కనిపిస్తోంది.

ఇటీవలి వివాదాలు, విభేదాలకు ముగింపు పలకడం ద్వారా రాజకీయ ఇమేజ్ కాపాడుకోవాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. తర్వాత జరిగే కేబినెట్ సమావేశమే ఈ మార్పుల ఫలితాలను ప్రతిబింబిస్తుంది.

# కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

విశాఖపట్నం వైయస్ జగన్కి మంచి పేరొస్తుందనే భయంతోనే అదానీ పేరు చెప్పకుం డా గూగుల్ డేటా సెంటర్ పేరుతో చివరి నిమిషం వరకు చంద్రబాబు, లోకేష్ మార్కెటింగ్ చేసుకున్నారని, వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత ప్రజలకున్న అనుమానాలన్నీ తొలగిపోయాయని అనకాపల్లి జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేక గూగుల్ డేటా సెంటర్ ని వైయస్ఆర్సీపీవ్యతిరేకించిందని ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకి దమ్ముంటే గూగుల్ డేటా సెంటర్లో అదానీ భాగస్వామ్యం లేదని చెప్పగలరా అని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

# ఇంటర్ విద్యావిధానంలో కొత్త మార్పులు

హైదరాబాద్, అక్టోబరు 25, తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి అనేక చర్యలుచేపడుతోంది. ఇప్పటికే పాఠశాల విద్యలో అనేక మార్పులు చేసింది. హాజరు శాతం పెంచేలా ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయుల దుమ్మాకు చెక్ పెట్టింది. ఇంటర్మీడియెట్‌లోనూ సంస్కరణలు మొదలు పెట్టింది. ఇప్పటికే పెరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించింది. తాజాగా ప్రాక్టికల్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఎంపీసీ గ్రూప్‌లో భౌతిక, రసాయనశాస్త్రాల ప్రాక్టికల్స్‌కు 15+15 మార్కులు ఉంటాయి. బైపీసీ గ్రూప్‌లో నాలుగు సబ్జెక్టులకు 120 మార్కులు.. వాటిని కూడా సగం, సగం పద్ధతిలో కేటాయిస్తారు. ఈ మార్పుతో విద్యార్థులు ల్యాబ్‌లలో తరగతులు ప్రారంభ దశ నుంచే అనుభవమేర్చుకోగలరని అధికారులు భావిస్తున్నారు.మార్కెట్ ధోరణులకు అనుగుణంగా కొత్త ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) గ్రూప్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటి వరకు ఉన్న సీఈసీ గ్రూప్‌లో సివిక్స్ స్థానంలో ఎకౌంటెన్సీని తీసుకురావడం ద్వారా విద్యార్థులకు వాణిజ్య రంగంలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం తెలంగాణ ఇంటర్ సిలబస్ జాతీయ ప్రమాణాల కంటే విస్తారంగా ఉండటంతో, దానిని ఎన్సీఈఆర్టీ ప్రమాణాలకు సమానంగా కుదించాలని నిర్ణయించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో కొంతభాగం తొలగించనున్నారు. తద్వారా విద్యార్థులపై పరీక్షల భారం తగ్గుతుందని భావిస్తున్నారు.టెక్నాలజీ సమన్వయాన్ని పెంచేందుకు ప్రతి పుస్తకంలో క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. విద్యార్థులు దాన్ని స్కాన్ చేసి సంబంధిత విషయాలపై అదనపు వీడియోలు, వివరణలు తెలుసుకోవచ్చును. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండువర్గాలకు కూడా సమయోచిత మార్గదర్శకంగా ఉపయోగపడనుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ సంస్కరణలు పరీక్షా వ్యవస్థలో సార్వత్రిక మార్పుకు నాంది. “ఒక్కసారి పరీక్ష, జీవితాంతం ఫలితం” అనే పాత ధోరణి నుంచి బయటపడుతూ, నిరంతర అంచనా ? ప్రాక్టికల్ పరిజ్ఞానం ? టెక్నాలజీ ఆధారిత అధ్యయనంపై ఇంటర్ విద పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నట్లు విద్యావేత్తలు భావిస్తున్నారు.

# కవితపై భూ కబ్జా ఆరోపణలు



రంగారెడ్డి, అక్టోబరు 25, ఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత, ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఎఆఖఒ కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడిపించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూబదిలీ జరిగిందని , దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు.

ఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా.. వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు. ఈ ఆరోపణలు ప్రజల్లోకి వెళ్లడానికే ఆయనీ వ్యూహం పాటించి ఉంటారు. ఈ అంశంపై ముందు ముందు మరింత రాజకీయం జరిగే అవకాశం ఉంది.

# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ

నిజామాబాద్ అక్టోబరు 25, నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్ట్లో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది.ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మల్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహ ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయిఅక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. 2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్‌లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

# రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

మహబూబ్ నగర్, అక్టోబరు 25, రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది.ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా మనుగుతున్నారు.

# మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ

హైదరాబాద్ అక్టోబరు 25, సుమారు 40 ఏళు ్లగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది.పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది.

ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం

విజయవాడ ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమైయింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా రూపాంతరం అయింది. ఆదివారం తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఎల్లుండికి నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం . దీని ప్రభావంతో ఇవాళ కోనసీమ,కృష్ణా,బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమయింది. ప్రకాశం, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## ముత్యంపేట చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో రియల్ ఎస్టేట్ దందా...

## స్థానికులు ఆగ్రహం తో ఆందోళన

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూములను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపట్టడం కలకలం రేపుతోంది.కొండగట్టు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతుండటంతో, కొందరు వ్యాపారులు తుమ్మచెరువులో సుమారు ఆరు ఎకరాల భూమిని “శ్రీ ఆంజనేయ ప్రకృతి ఫార్మ్‌ల్యాండ్” పేరిట విక్రయించేందుకు ప్రయత్నించారు. ఐదు గుంటల ప్లాటు 20 లక్షలకే అందుబాటులో ఉందని ప్రచారం చేస్తూ, రిజిస్ట్రేషన్ అనంతరం పెట్టుబడి రాబడి లేదా గంధపు చెట్ల లాభం పేరుతో వినియోగదారులను ఆకర్శించారు.ఇదే క్రమంలో “యూ టీ ఇన్‌ఫ్రా గ్రూప్” ఆధ్వర్యంలో ఆదివారం సెలవు దినాన విందు కార్యక్రమం ఏర్పాటు చేసి, పలువురు కస్టమర్లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంపై అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్థులు ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్థానిక
పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే సరికి నిర్వాహకులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం చెరువు పరిధిలోని భూములకు ఎటువంటి లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న “తుమ్మచెరువుకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని,
చెరువు పరిధిలో అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తుమ్మచెరువును మల్యాల మండల పరిధిలో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారని ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అయినా కొందరు స్థానిక నాయకుల సహకారంతో చెరువును అక్రమంగా చదును చేసి ప్లాట్లు అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హరీష్ రావుకు సవాల్ విసిరిన మంత్రి అడ్లూరి

సిద్దిపేట క్యాబినెట్ లో వ్యక్తిగత విషయాలపై చర్చ పెట్టారన్న హరీష్ రావు వ్యఖ్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జగలేదని అన్నారు. హరీశ్ రావు సెంటిమెంట్ గా భావించే సిద్దిపేట వెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేద్దామని అన్నారు. హరీష్ రావు చెప్పిన మాటలు నిజమైతే ప్రమాణం చేయడానికి రావాలి అని సవాల్ విసిరారు.

## ఐదు కిలోల బరువున్న శిశువు జననం

భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు కిలోల బరువున్న బాల భీముడికి జన్మనిచ్చింది ఓ గర్భిణీ. మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ పురిటినొప్పులతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరింది. గర్భిణీకి ఈరోజు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం సురక్షితంగా కాన్పు చేయడంతో ఆ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన మగ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఐదు కిలోల బరువు ఉండడంతో వైద్య బృందం ఆశ్చర్యానికి లోనయ్యారు.
పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ ప్రసవం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.అక్కడ వైశ్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెకు షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాణిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ మహిళను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్చుకున్న అనంతరం వైద్యులు గర్భిణీ రాణికి సాధారణ కాన్పు కష్టతరం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో శస్త్రచికిత్స నిర్వహించి సురక్షితంగా డెలివరీ చేశారు. ప్రస్తుతం ఐదు కిలోల బరువుండి సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న శిశువుతోపాటు తల్లి కూడా క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య బృందం కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో అందిస్తున్న సేవలకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## వర్షాలకుతడిసిన ధాన్యం

నల్లగొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గంలో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఐకెపి, పీఏసీఎస్ కేంద్రాల్లో.. 17 తేమ శాతం వచ్చి వారం రోజులు అవుతున్న.. ధాన్యం కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## కూకట్ పల్లిలో ఆర్టీయే తనిఖీలు

కూకట్పల్లి ప్రాంతంలో ఆర్టీవో అధికారులు విస్తృతంగా తనిఖీలు జరిపారు. 20 బస్సులను తనిఖీలు చేసారు. భద్రతా ప్రమాణాలు పాటించని కావేరీ ట్రావెల్ బస్సు సీజ్ చేసారు. మరో రెండు బస్సులపై చలాన్ల విధించారు. రోడ్లపై నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. బస్సులు, ఆటోలు, ద్విచవాహనాలను , క్యాబ్లను పరిశీలించారు. ఇన్సూరెన్స్, లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేసారు. ప్రత్యేకంగా ట్రావెల్స్ వాహనాలపై దృష్టి సారించారు. భద్రత దృష్ట్యా సీటు బెల్టులు, అత్యవసర ద్వారాలు , అగ్నిమాపక యంత్రాలు, ఉన్నాయా లేవా అని తనిఖీలు జరిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బస్సుపై పడిన విద్యుత్ తీగలు..

## విద్యార్ధులకు తప్పిన ప్రమాదం

సంగారెడ్డి సదాశివపేట పట్టణం గురునగర్ కాలనీలో స్కూల్ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. బస్సు పైన విద్యుత్ వైరు తెగిపడింది. బస్సు స్పీడ్గా ముందుకు వెళ్లడంతో ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో సుమారు 20 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం

## కృష్ణానగర్ లో మంత్రి పొన్నం ప్రచారం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ బ్లాక్ 3 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరయ్య, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి ఇతర ముఖ్య నేతలు డోర్ టూ డోర్ ప్రచారం చేసారు.
డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు మహిళలు,వృద్ధులు ఓట్లర్లకు వివరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచార ర్యాలీ లో భారీగా పాల్గొన్నారు.
మహిళలను,వృద్ధులను మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అడిగారు.
మంత్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ లో రోడ్లు, నాళాలు,మంచి నీటి సౌకర్యాలు అంత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వచ్చాయని తెలిపారు.

## ఆలయంలో మంత్రి లక్ష్మణ్ ప్రమాణం

సిద్దిపేట క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రమాణం చేసారు. మంత్రి హరీష్ రావుకి మరో సవాల్ విసిరారు.అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో అతిపెద్ద 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహం వద్దకి రా. 20 నెలల్లో మేమేం చేశామో పదేళ్ళలో మీరేం చేశారో చర్చిద్దాం. మాజీ సీఎం కేసీఆర్ వస్తానంటే నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకు వస్తా. మీతో వివాదం పెట్టుకోవడం మాకు ఇష్టం లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మేము ఎలా పని చేస్తున్నామో నిర్ణయిస్తారు. క్యాబినెట్ లో మంత్రుల వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని నేను ప్రమాణం చేస్తున్నా. హరీష్ రావు మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న. గతంలో హరీష్ రావు ఎమ్మెల్యే కాకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తారా లేదా అన్నది కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలని అన్ననారు.

## ఏసీబీ వలలో జిల్లా సహకార శాఖ అధికారి

మంచిర్యాల ఏసీబీ వలలో మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు నాయక్ చిక్కాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లోని నివాసంలో రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డాడు.సస్పెండ్ అయిన ఉద్యోగికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు చేసే విషయంలో 7లక్షలు లంచం డిమాండ్ చేయగా మొదటి విడత 2 లక్షల రూపాయలు ఇచ్చే క్రమంలో ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు.
మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఎసిబి అధికారులు విచారణ చేపట్టారు.

## రైతుల బైఠాయింపు



నల్లగొండ జిల్లా, మాడుగులపల్లి మండలం కేంద్రంలో అన్నదాతలు రోడ్డెక్కారు. నార్కెట్ పల్లి -అద్దంకి హైవేపై దాదాపు 40 నిమిషాల పాటు రోడ్డుపై బైఠాయించారు. మాడుగులపల్లి ఐకెపి, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో.. ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్న, 17 తేమ శాతం వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఆ తర్వాత.. పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో.. రోడ్డుపై నుంచి కదిలారు. స్తానిక సిపిఎం నేతలు రైతుల ఆందోళనకు మద్దతు పలికారు..

## గోవుల రవాణాను అడ్డుకున్న వీహెచ్పి కార్యకర్తలు

భద్రాచలం నిబంధనలకు విరుద్ధంగ గోవులను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాలీ ఆటోలను భద్రాచలం పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామమైన గుండాల నుండి భద్రాచలం మీధుగా తప్పుడు ధ్రువపత్రాలతో గోవుల్ని హైదరాబాదుకి తరలించి సొమ్ము చేసుకోవాలనుకున్న వారికి ఊహించని షాక్ తగిలింది. భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద వాహనాలు ఆపకుండా తప్పించుకునే అక్రమార్కుల ప్రయత్నానికి విశ్వహింధ్ పరిషత్ కార్యకర్తలు చెక్ పెట్టారు. అక్రమ రవాణా చేస్తున్నారని ముందుగానే సమాచారం అందుకున్న విహెచ్పి కార్యకర్తలు భద్రాచలం చెక్ పోస్ట్ దాటి వేగంగా వెలుతున్న వాహనాలని బ్రిడ్జి పై చేధించి పట్టుకున్నారు. వాహనాలను పోలీసులకు అప్పగించారు..ఈ నేపధ్యం లో పట్టుబడ్డ 12 గోవులను గోశాలకు తరలించారు. అక్రమ రవాణకి పాల్పడ్డ నిందితులలపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## పెద్ద అంబర్‌పేట్ వద్ద ఒఆర్‌ఆర్‌పై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

## ఆరుగురికి గాయాలు... వివిధ ఆస్పత్రులకు తరలింపు

హైదరాబాద్ అక్టోబర్ 25 రంగారెడ్డి జిల్లాలోని పెద్ద అంబర్‌పేట్ వద్ద ఒఆర్‌ఆర్‌పై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుగురు గాయపడడంతో డిఆర్ డిఒ, హయత్ నగర్ లో వివిధ ఆస్పత్రులకు తరలించారు. న్యూ గో ట్రావెల్స్ బస్సు మియాపూర్ నుంచి గుంటూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఓఆర్‌ఆర్ పైనుంచి కిందకు దిగుతుండగా మూలమలుపు వద్ద బోల్తాపడింది. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

విజయవాడ తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్థానిక పుట్టల్లో పాలు పోసి, మొక్కులు తీర్చుకుం టున్నారు. శివాలయాలకు సైతం భక్తులు పోటెత్తారు.అనాదిగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ తెల్లవారుజామునుంచే భక్తులు పుట్టలకు కుటుంబ సభ్యులతో చేరుకొని పూజలు చేశారు.నాగేం ద్రుడికి అతి ప్రీతికరమైన సిమ్మిడి, చలివిడిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ గా భక్తులు పుట్టల వద్దకు తరలిరా వడంతో సందడి వాతావరణం నెలకొంది.

# తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు?

## అదనపు కలెక్టర్లకు కొత్త బాధ్యతలు!

హైదరాబాద్  తెలంగాణ ప్రభుత్వం పాలనాపరంగా సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సర్వే అటవీ సరిహద్దుల సెటిల్మెంట్లు పథకాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం కింద పనిచేసే జాయింట్ కలెక్టర్ పదవిని కూడా రద్దు చేసింది. ఈ పథకంలోని ఇతర సిబ్బందిని సైతం విధుల నుంచి విడుదల చేశారు. ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారుల పీఎస్ఓ, పనిని ఆయా జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్లకు అప్పగించారు. దీంతో ఇకపై అదనపు కలెక్టర్లే ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారులుగా వ్యవహరించనున్నారు. అటవీ భూమిని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించడానికి ముందు వచ్చే అభ్యంతరాలను, ఇతర అటవీ సమస్యలను ఇకపై అదనపు కలెక్టర్లే పరిష్కరించనున్నారు. సర్వే పూర్తయ్యే వరకు జిల్లా రెవెన్యూ, అటవీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది

# ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచాలి

## ప్రిన్సిపల్ ఎం. చంద్రశేఖర్

బ్రహ్మంగారిమఠం  ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక మొక్కను పెంచే దృక్పథం అలవర్చుకోవాలని స్థానిక వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. చంద్రశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల కరస్పాండెంట్ డా. డి. ఎల్. రవీంద్రరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. కె. వలి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ అధికారులు వెంకటరామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. గురుస్వప్న ఆద్వర్యం లో వాలంటీర్లు చేత మూడవ రోజు జంగం రాజుపల్లె పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకునేటువంటి బాధ్యత విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలని వారు సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ గురుస్వప్న మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా దృక్పథంతో ఎన్ఎస్ఎస్ లో చేరి సమాజ అభివృద్ధిని కాంక్షిస్తూ, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులు సమాజానికి మంచి చేకూర్చేవారు అవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరలక్ష్మి, ఉష, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యల

## పరిష్కారానికి కృషి చేయండి - ఎంపీపీ

బేతంచేర్ల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మండల అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో ఫజల్ రహిమాన్, జడ్పిటిసి శివలక్ష్మి, ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలోడ్రైనేజీ కాలువలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలాగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయి అధికారులు మూడు నెలలలో చేసిన అభివృద్ధి పనులను వారు వివరించారు. కోఆప్షన్ సభ్యుడు రహమతుల్లా మాట్లాడుతూ ప్రదేశిక సభ్యులకు సంవత్సరం నుండి ఇంతవరకు జీతాలు ఇంతవరకు ఇవ్వలేదని వాటిని మాకు త్వరగా ఇచ్చేలాగా చూడాలన్నారు. ఈ సమావేశానికి కొంతమంది అధికారులు రాకపోవడంతో ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎవరిని అడిగి పరిష్కరించుకోవాలన్నారు. వారినీ పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు సి. బెళగల్

అల్పపీడన ప్రభావం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సి. బెళగల్  మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. సి. బెలగల్ మండల కేంద్రంలోని స్థానిక చెరువు నిండి అలుగు ద్వారా చెరువు నీరు పొంగి బయటకు పారుతుంది. సి. బెళగల్ చెరువు నిండడంతో సి. బెళగల్, కృష్ణ దొడ్డి, బురాన్ దొడ్డి, గొల్లల దొడ్డి గ్రామాలలోని బావులు, బోర్లలో నీటి జల పెరుగుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు 18.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అర్ధగనాంక అధికారి ఆదినారాయణ తెలిపారు.

# పత్తిరైతులు పట్టణంలో ఏర్పాటుచేసిన జిన్నింగుమిల్లు నందు గిట్టుబాటు ధరకు పత్తిని అమ్ముకోవాలి



నంద్యాల పట్టణంలో శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్ జిన్నింగు మిల్లు నందు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుజాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్×నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్‌జిల్లాలోని రైతులందరూ తాము పండించిన పత్తిని పట్టణంలో ఏర్పాటుచేసిన జిన్నింగుమిల్లు నందు గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జెసి కొల్లా బత్తుల కార్తీక్ జిల్లాస్థాయి పత్తి కొనుగోలు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పత్తి రైతులు తాము పండించిన పత్తిని గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు పట్టణంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతము మార్కెట్ లో పత్తి కనీసమద్దతు ధర రూ. 7710/-(పొట్టి పింజ రకం) మరియు రూ. 8110/-(పొడవు పింజరకం) కంటే తక్కువ ఉన్నందున నంద్యాల పట్టణంలో శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్ జిన్నింగు మిల్లు నందు కాటన్ కార్పోరేషన్ వారు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పత్తి రైతులు వారు పండించిన పత్తిని జిన్నింగుమిల్లునకు తీసుకువచ్చి గిట్టుబాటుధరకుఅమ్ముకోవచ్చునన్నారు. రైతులు జిన్నింగు మిల్లుకు తీసుకొచ్చే పత్తిని ముందుగా రైతుసేవ కేంద్రం నందు ఈ క్రాప్ రిజిస్ట్రేషన్ మరియు కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ చేయించుకొని జిన్నుంగు మిల్లునకు తీసుకురావలసిందిగా తెలియచేయడమైనది× పత్తికి కనీస నాణ్యత ప్రమాణాలు పాటించవలసినదిగాతెలియచేయడమైనది. మరియు ఈ-క్రాపు రిజిస్ట్రేషన్ మరియు కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ నందు నమోదు చేసుకొన్న పత్తిని మాత్రమె కొనుగోలు చేయబడును. సదరు అవకాశాన్ని నంద్యాల జిల్లా పత్తి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి అబ్దుల్ రెహ్మాన్, జిల్లా వ్యవసాయ అధికారి, ఫైర్ అధికారి ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా అడిషనల్ ఎస్పీ మురారి జిన్నింగ్ మిల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో వాన

హైదరాబాద్ లింగంపల్లి, చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సుదర్శన్ నగర్ కాలనీ రోడ్డు పూర్తిగా వరద నీటితో నిండి చెరువును తలపిస్తుంది.  మియాపూర్ నుంచి చందానగర్ వెళ్లే ప్రధాన రహదారిపై వరదనీరు చేరడంతో ట్రాఫిక్ జాం ఏర్పడింది.

## ఇండియన్ కంటైనర్ కార్పొరేషన్ డిపోలో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్లో మరో అగ్నిప్రమాదం సంభవించింది. కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడ్స్ షెడ్ రోడ్డులో ఉన్న ఇండియన్ కంటైనర్ కార్పొరేషన్ డిపోలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రసాయనాలు నిలువ ఉంచే గోదాములో మంటలు చెలరేగినట్టు పోలీసులు గుర్తించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

**తుంగమడుగులో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం**

**గుడుంబా స్వాధీనం**

కాగజ్ నగర్ శనివారం ఉదయం తుంగమడుగు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కాగజ్నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, రూరల్ సీఐ కుమారస్వామి, ఈస్గాం ఎస్సై కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 20 లీటర్ల గుడుంబా, 30 కిలోల బెల్లం, 1 కిలో అలం స్వాధీనం చేసుకున్నారు. అలాగే, 3000 లీటర్ల గుడుంబా వాష్ ను నాశనం చేశారు. గ్రామ ప్రజలకు అక్రమ మద్యం సేవనాన్ని మానుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు: నగరంలో 20 కి.మీ సైకిల్ ర్యాలీ సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ మార్గం వివరాలు: శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసిందని సీపీ తెలిపారు. కార్యక్రమ అనంతరం సీపీ ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరికీ  సీపీ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. అక్టోబర్ 31 వరకు వారోత్సవాలు: పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్ లతో పాటు పాఠశాల విద్యార్థులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు సిబ్బందికి "ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పాత్ర



నంద్యాల అమరవీరుల సంస్మరణవారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు పోలీసు సిబ్బందిలో గల సృజనాత్మకత ఆలోచన శక్తిని వెలికితీయడం కొరకు ఆధునిక పోలీసులు వ్యవస్థ పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి " ప్రస్తుత కాలంలో పోలీస్ వ్యవస్థలో సాంకేతికత పాత్ర అనే అంశంపై వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నంద్యాల





సబ్ డివిజన్ నుండి 27 మంది పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది వ్యాసరచన మరియు వకృత్వ పోటీల ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తూ సాంకేతికత పోలీసుల విధుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఇది నేరాలను నివారించడం, గుర్తించడం, దర్యాప్తు చేయడంలో పోలీసుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతోందనీ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోసిస్తుందని క్రింది విధంగా వివరించారు. నేర నివారణ మరియు నిఘా గ్రామీణ /పట్టణాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ, ట్రాఫిక్ నిర్వహణ మరియు నేరాల గుర్తింపు సులభం అవుతుంది. ఉదాహరణకు నంద్యాల జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సీసీటీవీల ద్వారా నేరాలను అరికట్టడంలో మంచి ఫలితాలను సాధించారు. అదేవిదంగా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడినప్పుడు, విపత్తుల సమయంలో, లేదా నేరస్థులను ట్రాక్ చేయడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారని ఇవి రియల్ టైమ్ ఏరియల్ ఫుటేజీని అందిస్తాయి, ఇది పరిస్థితులను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది మరియు నేరస్తులను, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దర్యాప్తు మరియు సాక్ష్యాల సేకరణ ఆధునిక నేర దర్యాప్తులో డిజిటల్ సాక్ష్యాల సేకరణ కీలకం. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి సమాచారాన్ని సేకరించి, కోర్టులో సాక్ష్యంగా సమర్పించడం దీనిలో భాగం. ఇంటర్నెట్ ఆధారిత నేరాలైన సైబర్ స్టాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, మరియు హ్యాకింగ్‌లను పరిష్కరించడానికి ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇవి అధునాతన ఫోరెన్సిక్ సాధనాలను ఉపయోగిస్తాయి. ముఖ్యమైన పండుగలు ఊరేగింపులు వి వి ఐ పి బందోబస్తు మొదలగు వాటిలలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా తప్పిపోయిన వారిని, నేరస్థులను గుర్తించడం పోలీసులకు సులభం అవుతుంది. ప్రజల భద్రత మరియు సేవలుమహిళలు మరియు విద్యార్థినుల భద్రత కోసం షి టీమ్స్ వంటి విభాగాలు మొబైల్ నంబర్ల ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తున్నాయి. పెట్రోలింగ్ వాహనాల్లో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో దగ్గరలో ఉన్న వాహనాలను పంపడం సులభం అవుతుంది తెలియజేశారు. ఈ వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు సాయుధ బలగల డి. ఎస్. పి శ్రీనివాసరావు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ మనోహర్, టీచర్లు .కిరణ్ కుమార్ రెడ్డి, ఎ. సుందర్ రావు, కె. వి సుబ్బారెడ్డి, జి .నాగేంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# పేపర్ బోర్డ్ రసాయనాలను అరికట్టండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణం లో ఉన్న శ్రీ లక్ష్మీ పేపర్ బోర్డు నుండి విడుదలయ్యే రసాయనిక కెమికల్ వ్యర్థాలు నీరు తూము చెరువు లో కలవడం ద్వారా పశువులు, చేపలు మృత్యువాత చెందుతున్నాయని అశ్వరావుపేట తాసిల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. రసాయనిక కెమికల్ నీరు పంట పొలాల్లోకి కలపడం ద్వారా వ్యవసాయంలో నష్టాల బారిన పడుతున్నామని రైతులు వాపోతున్నారు. పేపర్ బోర్డు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఫిర్యాదు చేశారు.

# స్టార్టప్ ఇండియా పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదా!

## ఈ ఏడాది అక్టోబర్ వరకు మూతపడ్డ11,223 స్టార్టప్ కంపెనీలు

## బీ2సీ ఈ-కామర్స్ రంగంలోనే అత్యధికం.. స్టార్టప్‌లకు సవాళ్లు..




న్యూఢిల్లీ అక్టోబర్ 25 : కేంద్రంలోని మోదీ సర్కారు 2016లో ఆర్భాటంగా ప్రారంభించిన స్టార్టప్ ఇండియా పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉన్నది. భారీ సంఖ్యలో స్టార్టప్‌లు మూతపడుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ వరకు 11,223 స్టార్టప్ కంపెనీలు మూతపడ్డాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం అవుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగళూరుకు చెందిన ఓ లాజిస్టిక్స్ స్టార్టప్ తన ఉద్యోగులకు ఓ రెండు లైన్ల ఈమెయిల్ పంపించింది. అందులో సబ్జెక్ట్ దగ్గర వైండింగ్ డౌన్(మూసేస్తున్నాము) అని ఆ కంపెనీ రాసింది. నాలుగేళ్లలో కేవలం నాలుగైదు ప్రాజెక్టులను మాత్రమే సంపాదించుకున్న ఆ కంపెనీ ఇక మూసేయడమే మంచిదని నిర్ణయించుకుంది. అలా మూసివేతకు గురైన కంపెనీలు వేల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలు మనుగడ సాగించి మూతపడగా మరికొన్ని ప్రారంభించిన కొన్ని నెలలకే కాలగర్భంలో కలసిపోయాయి.

స్టార్టప్‌లకు సవాళ్లు..

2025లో అక్టోబర్ వరకు 11,223 స్టార్టప్‌లు దేశంలో మూతపడినట్లు ట్రాక్సన్ గణంకాలు చెబుతున్నాయి. 2024లో 8,649 స్టార్టప్‌లు మూతపడ్డాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 30 శాతం అధికంగా స్టార్టప్‌లు మూతపడ్డాయి. ఈ ఏడాది మూతపడిన ప్రముఖ స్టార్టప్‌లలో ఫై, హైక్, బీప్‌కార్ట్, ఆస్ట్రీ, ఓమ్ మొబిలిటీ, కోడ్ పారట్, బ్రలిప్, సబ్బల్ లే, ఓటీపీ, లాగ్ 9 మెటీరియల్, ఏఎన్ఎస్ కామర్స్ వంటివి ఉన్నాయి. తాము అనుకున్న లక్ష్యాలకు చేరువ కాలేకపోవడం, రెగ్యులేటరీ సమస్యలు, ఎక్కువ కాలం నిరీక్షించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు లేకపోవడం మొదలైనవి స్టార్టప్‌ల మూసివేత వెనుక ఉన్న కొన్ని ప్రధాన కారణాలని తెలుస్తోంది.బీ2సీ((బిజినెస్ టు కన్స్యూమర్) ఈ కామర్స్‌లోనే అత్యధిక మూసివేతలు చోటుచేసుకున్నట్లు ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ తెలిపారు. బీసీసీ ఈకామర్స్‌లో 5,776 స్టార్టప్‌లు మూతపడగా ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్‌లో 4174, సాస్(సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్)లో 2,785 మూసివేతలు జరిగాయని ఆమె తెలిపారు. తమ ప్రొడక్ట్‌ని మార్కెట్‌కి తగ్గట్టుగా తయారుచేయడంలో, స్థిరమైన వ్యాపార విధానాలను రూపొందించడంలో స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ మూసివేతలు రుజువు చేస్తున్నాయని ఆమె చెప్పారు. వినియోగదారుడికి సంబంధించిన వ్యాపారాలలో కస్టమర్‌కు కల్పించే ప్రయోజనాలు ఎక్కువగా ఉండడం, అందుకు తగ్గట్టుగా ఆదాయం కనిపించకపోవడం, వ్యాపారాన్ని కొనసాగించేందుకు నిధుల లేమి వంటి ప్రధాన కారణాలుగా ఆమె తెలిపారు.

బీ2సీ ఈ-కామర్స్ రంగంలోనే అత్యధికం..

ఒకనాడు స్టార్టప్‌లు పెద్దసంఖ్యలో స్థాపించేందుకు కేంద్ర స్థానంగా ఉన్న బీ2సీ ఈ-కామర్స్ రంగంలోనే ఇప్పుడు సగానికి పైగా మూసివేతలు జరగడం గమనార్హం. వినియోగదారుడికి భారీ డిస్కౌంట్లు ఇవ్వడంపైనే మనుగడ సాధించాలనుకున్న కంపెనీలు తీవ్రంగా నష్టాల ఊబిలో చిక్కుకున్నాయి. ఆదాయం లభించే మాడ్యూల్స్‌గా పరిగణించిన ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, సాస్ కూడా షట్‌డౌన్ బారిన పడక తప్పలేదు. 4,174 ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, 2785 సాస్ స్టార్టప్‌లు ఈ ఏడాది మూతపడినట్లు ట్రాక్సన్ వెల్లడించింది. ఇవిగాక ఫ్యాషన్ టెక్‌లో 840, హెచ్ఆర్ టెక్‌లో 846, ఎడ్యుకేషన్ ఐటీలో 549 స్టార్టప్ కంపెనీలు ఈ ఏడాది మూతపడ్డాయి. సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం కోసం ఏర్పడిన ఈ కంపెనీలు కస్టమర్ అవసరాలను, వారి కొనుగోలు శక్తిని అంచనా వేయడంలో విఫలమయ్యాయి. ఇక హెల్త్‌కేర్ బుకింగ్ ప్లాట్‌ఫారాలలో 762 స్టార్టప్‌లు కనుమరుగయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ టెక్‌లో 579, ఇంటర్నెట్ ఫస్ట్ బ్రాండ్స్‌లో 817 స్టార్టప్‌లు ఈ ఏడాది మూతపడ్డాయి. వందల స్టార్టప్‌లు మూతపడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మోదీ సర్కారు పథకాలు ఆరంభ శూరత్వంగానే మిగిలిపోతున్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు.

# కొడుకు పుట్టలేదని 9 నెలల పాపతో సహా బావిలో దూకి వివాహిత ఆత్మహత్య



మంచిర్యాల కొడుకు పుట్టలేదని 9 నెలల పాపతో సహా బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలో నివసిస్తున్న చెటుపల్లి శ్రవణ్, స్పందన(24) అనే దంపతులకు వీరికి నాలుగేళ్ల క్రితం వివాహం జరగగా, ఇద్దరూ ఆడ పిల్లలే(3 ఏళు , 9 నెలలు) పుట్టడంతో, గత కొంత కాలంగా తీవ్ర మనస్తాపానికి గురైన స్పందన మగ పిల్లవాడు జన్మించలేదని ఆవేదనతో, తన 9 నెలల పాపతో పాటు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పి పోయిన ఐదేళ్ల బాలికను కనిపెట్టిన పోలీసులు



తణుకు మండలం తేతలి గ్రామంలో ఇటీవల అదృశ్యమైన ఐదేళ్ల బాలిక ఆచూకీని తణుకు రూరల్ పోలీసులు, కనుగొని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తణుకు రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, రూరల్ సీఐ కృష్ణ కుమార్ వివరాలు వెల్లడించారు.

ఈనెల 20న తేతలి గ్రామంలో ధనకొండ వీరమ్మ (5)అనే బాలిక అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ అద్నన్ నయీం అస్మీ ఆదేశాలు మేరకు రూరల్ సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో బాలిక ఆచూకీ కోసం నాలుగు బృందాలు ఏర్పాటు చేసారు.

పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన సంచార జాతులకు చెందిన బాలిక తల్లిదండ్రులు ఏసు, ఏసమ్మ తేతలి గ్రామంలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈనెల 20న బాలిక వేరమ్మను తాత్కాలిక నివాసం వద్ద ఉంచి భిక్షాటన కోసం తల్లిదండ్రులు బయటకు వెళ్లిపోయారు. అదేరోజు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి బాలిక లేకపోవడంతో తణుకు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాలిక జాతీయ రహదారి పైకి వచ్చి గుర్తు తెలియని ఆటో ఎక్కి బస్టాండ్ దగ్గర దిగినట్లుగా సీసీ కెమెరాల్లో నమోదు అయినట్లు గుర్తించారు.

బస్టాండ్ వద్ద బాలికను తీసుకుని అక్కడే భిక్షాటన చేసుకుంటున్న దంపతులు ఆకివీడు వెళ్లినట్లుగా గుర్తించారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా ఈనెల 24 రాత్రి సమయంలో ఆకివీడు రైల్వే స్టేషన్లో బాలికను గుర్తించిన తణుకు రూరల్ పోలీసులు, బాలికను సురక్షితంగా తీసుకువచ్చి డిఎస్పీ విశ్వనాథ్, సిఐ కృష్ణ కుమార్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

# ఉదయం వేళల్లో మద్యం త్రాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## వ్యాపారస్తులు వారికి కేటాయించిన ప్లేస్ లోనే వ్యాపారం చేసుకోవాలి
## వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు
## వారంలో మూడు రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ (ఆర్ఓపి )ప్రోగ్రాములు
## వ్యాపారస్తులు వారికి కేటాయించిన ప్లేస్ లోనే వ్యాపారం చేసుకోవాలి
## వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు
## ట్రాఫిక్ పరంగా వాహన దారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే తమ కర్తవ్యమ్
## చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీ.జగన్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్ అక్టోబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి శిక్షలు తప్పవని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీ.జగన్ రెడ్డి హెచ్చరించారు. చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాద్యతలు చేపట్టిన నేపద్యం లో ఆయనను కలిసిన మీడియా తో మాట్లాడారు. చిలకలగూడ పరిదిలో చిలకలగూడ, ఆలుగడ్డ బావి, మెట్టు గుడా ప్రాంతాలు ప్రదాన ట్రాఫిక్ సమస్యాత్మక ప్రాంతాలని, రైల్ నిలయం బ్రిడ్జ్ గుండా అటు



చిలకలగుడా నుండి వచ్చే వాహనాల వల్ళ ఒక్కోసారి బ్రిడ్జ్ లవద్ద ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని అలాంటి సమయం లో అప్రమత్తమై తమ సిబ్బంది తో ట్రాఫిక్ ను క్లియర్ చేస్తూ వాహన దారులకు ఇబ్బంది కలుగ కుండా చేస్తున్నట్లు తెలిపారు.అంతే కాకుండా సికింద్రాబాద్ %-%యాదగిరిగుట్ట- వరంగల్ కు వెళ్ళే రహదారి ఇదే కావున విఐపి ల మూమెంట్లు ఉంటాయని,అలాంటి సమయాల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ ను నియంత్రించు తున్నట్లు తెలిపారు.ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో కానిస్టేబుల్ హొంగార్డులు అక్కడ ఉండి ట్రాఫిక్ ను సాఫీగా వెళ్లే విధంగా కృషి చేస్తున్నామన్నారు ప్రధాన చౌరస్తాలో అంబులెన్స్ వచ్చిన సమయంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటే ఆయన సాఫీగా వెళ్లిపోయే విధంగా ప్రజలు తీసుకుంటున్నామని అంబులెన్స్ వెళ్లిపోయాక మళ్ళీ యధావిధిగా ట్రాఫిక్ రాకపోకలు కొనసాగిస్తున్నామన్నారు. పై అధికారుల ఆదేశం మేరకు వారంలో మూడు రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ (ఆర్ఓపి )ప్రోగ్రాముసు చేపడుతున్నట్లు తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ సాయంత్రం,రాత్రి వేలల్లో కాకుండా మధ్యాహ్నం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు కుడానిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సంబంధించి ఏర్పడిన ప్రధాన ఏర్పడిన సమస్యలుంటే నేరుగా తనను గా సంప్రదించవలసిన ఆయన కోరారు.. వ్యాపారస్తులు వ్యాపారస్తులకు కేటాయించిన ప్లేస్ లోనే వ్యాపారం చేసుకోవాలన్నారు వాటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో తమ సిబ్బంది సహకారాలు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు

# ఫలించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి

## సొంతూళ్లకు చేరుకున్న 12 మంది జోర్డాన్ వలస కార్మికులు

హైదరాబాద్ అక్టోబర్ 25 బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి ఫలించింది. బతుకు దెరువు కోసం జోర్డాన్ వెళ్లి చిక్కుకున్న 12 మంది వలస కార్మికులు ఎట్టకేలకు సొంతూళ్లకు చేరుకున్నారు. జోర్డాన్లో వారు పనిచేసే కంపెనీకి పెనాల్టీతో పాటు, రవాణ ఖర్చును భరించి బాధితులను తెలంగాణాకు రప్పించ్చారు.

శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్టులో దిగిన బాధితులు, నేరుగా హరీశ్ రావు ఇంటికి వెళ్లి కలిశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఎన్ని సార్లు తమ సమస్య చెప్పుకున్నా పట్టించుకోలేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. తమను తిరిగి భారత దేశానికి తీసుకొచ్చిన హరీశ్ రావుకు, బీఆర్ఎస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపిన బాధితులు. ఈ సందర్భంగా హరీశ్ రావు.. వారి కుటుంబ పరిస్థితులు, జోర్డాన్‌లో ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోనే ఉండి ఉపాధి, ఉద్యోగ మార్గాలు ఆలోచించాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల్లోని తమ తమ సొంతూళ్లకు చేరుకున్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ఆదేశాలతో జోర్డాన్ లో చిక్కుకున్న 12 మందిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేశామన్నారు. బతుకు తెరువు కోసం, అప్పులు తీర్చడం కోసం జోర్డాన్, ఇజ్రాయిల్, గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో చిక్కుకొని ఎంతో మంది బతుకులు ఆగం అవుతున్నాయి. 12 మంది వలస కార్మికుల సమస్య తెలియగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించి వారికి సాయం అందించాలని కోరాం. మరోవైపు జోర్డాన్ లోని ఇండియన్ ఎంబసీ ఆఫీస్ కు వెళ్లి కార్మికులు అనేక సార్లు మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసారు. అయినా స్పందన లేదు. అందుకే జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది కోసం పెనాల్టీ కట్టి తిరిగి స్వదేశానికి తీసుకువచ్చామని చెప్పారు.'ఇప్పటికైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంతోమంది ఉపాధి నిమిత్తం వివిధ దేశాల్లో అనేక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

మన పిల్లల్ని మనం కాపాడుకోవడం ప్రభుత్వాల బాధ్యత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతే బీఆర్ఎస్ పార్టీ 12 మందినీ కాపాడి స్వదేశానికి తీసుకువచ్చింది. ఇవ్వాళ రేవంత్ రెడ్డి గల్ఫ్ సంక్షేమ బోర్డు పెడ్తా అని, వాళ్లకోసం ప్రత్యక పాలసీ తెస్తామని, నిధులు పెడతామని చెప్పారు. రెండేండ్లయినా రేవంత్ రెడ్డి నుంచి స్పందన లేదు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. మన రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్.. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నటువంటి తెలంగాణ బిడ్డలను తీసుకురావడానికి ప్రత్యేకమైన ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కానీ మీరు మరిచిపోతే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ వీళ్లందరిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. వలస కార్మికులకు బాసటగా నిలిచింది.' అని తెలిపారు.కాగా, జోర్డాన్ వలస కార్మికుల సమస్య తన దృష్టికి రాగానే దాదాపు రెండు వారాల నుంచి వారిని స్వదేశానికి రప్పించేందుకు హరీశ్ రావు ఎంతో కృషి చేశారు. ఒకవైపు జోర్డాన్ వలస కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహా మీడియా దృష్టికి తీసుకువెళ్లిన హరీశ్, మరోవైపు బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి ద్వారా భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. ఇంకోవైపు సంబంధిత కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో పెనాల్టీ చెల్లించి వారిని తెలంగాణకు తీసుకు వెళ్లేందుకు కంపెనీ ఒప్పుకున్నది. దీంతో వలస కార్మికుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా చెల్లించాల్సిన మొత్తంతో పాటు, స్వదేశానికి రావడానికి అయ్యే విమాన టికెట్లను సైతం స్వయంగా హరీశ్ రావు భరించారు.

ఎట్టకేలకు హైదరాబాద్ చేరుకున్న వారిని ప్రత్యేక వాహనాల్లో సొంతూళ్లకు తరలించారు.

# మద్యం అమ్మకాలను పరిశీలించిన ఎమ్మెల్యే

బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లోని మిత్ర వైన్స్ మద్యం దుకాణంను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ ఆకస్మిక తనికి నిర్వహించారు. అక్కడ విక్రయిస్తున్న మద్యాన్ని స్వయంగా పరిశీలించి, కల్తీ మద్యాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఎక్సైజ్ సురక్ష యాప్ వినియోగం గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిలీ మద్యం కట్టడి కోసం టెక్నాలజీ బాటలో ఏపీ ప్రభుత్వం అని నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం "ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్" ను అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్కు సంబంధించిన అన్ని వివరాలు వెంటనే మీ మొబైల్లో కనిపిస్తాయని తెలియజేశారు. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే అమ్మకాలు జరగాలి అనే విధానం ప్రారంభమవుతోందని అన్నారు.వినియోగదారులు కూడా యాప్ ద్వారా తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నంబర్ వంటి వివరాలను చెక్ చేసుకోవచ్చు తెలిపారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బాపట్లలో 5 కిమీ మారథాన్ రన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

బాపట్ల పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజల సేవలో ప్రతి అడుగు అంకితం చేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ జిల్లా పోలీసులకు, యువతకు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం 5 కిమీ మారథాన్ రన్ నిర్వహించడం జరిగింది. దీనిని జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా పాల్గొన్నారు. ఈ మారథాన్ రన్‌లో సుమారు 200 మంది విద్యార్థినులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన మారథాన్ రన్ చీలిరోడ్డు, పాత బస్టాండ్ మీదుగా గడియార స్థంభం సెంటర్ వరకు వెళ్లి తిరిగి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి స్ఫూర్తిని యువతలో నింపడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే పోలీస్ సిబ్బంది త్యాగాలు ఎప్పటికీ మరువరాని మహోన్నతమైనవని అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం ఐదు కిలోమీటర్ల మారథాన్ రన్ నిర్వహించామని, దీనిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పోలీసులతో పాటు విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. మొత్తం సుమారు 200 మందికి పైగా పాల్గొన్న ఈ మారథాన్‌లో విజేతలుగా నిలిచిన వారికి అక్టోబర్ 31వ తేదీన బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో వ్యాకృత, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నామని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ సేవా భావం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు కిలోమీటర్ల మారథాన్ పరుగులో ఓవరాల్ విజేతలుగా బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న డి. మనోహర్, పిజిఆర్ఎస్ సెల్‌లో విధులు నిర్వహించే సివిల్ కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డి, అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న బసల్ బోబాన్ లు వరుస మూడుస్థానాల్లో నిలిచారు.

## పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ప్రజాబలం ప్రతినిధి:అక్టోబర్ 25, 2025**– ఆదిలాబాద్ పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 27, 2025 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు ఎంఎస్పీ (MSP) ధర లభించేలా %జజ×% కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ %ూజుూ%ల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్%–ూ%, ఆదిలాబాద్%–దీ% కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు.

అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, %జజ×% ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు.

అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్ లో %ూ, దీ% కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

అలాగే నిన్న జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పర్యావరణం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### సింగరేణి పాఠశాలల సెక్రెటరీ వెంకటాచారి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 25**మందమర్రి ఏరియాలోని సింగరేణి హై స్కూల్ ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, జి.ఎం ఎడ్యుకేషన్ కొత్తగూడెం వెంకటాచారి సందర్శించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం యొక్క ఆవశ్యకత పై సందేశం ఇచ్చారు. అలాగే పాఠశాలను రికార్డులను తనిఖీ చేశారు, అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి అలాగే పరీక్షలలో మంచి మార్కులు ఎలా సాధించాలి. ఏ విధంగా ప్రయోజకులు కావాలి అనే అంశంపై పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం ఎడ్యుకేషన్ వెంకట చారి, ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్, ఎస్టేట్స్ ఆఫీసర్ నవనీత, డి.వై.పి.ఎం ఆసిఫ్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ జే.పురుషోత్తం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిసిసి రేసులో కాంపెల్లి సమ్మయ్య ముందంజ

### కాంగ్రెస్ విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రస్థానం ప్రారంభం
### కార్మిక నేతగా కోల్ బెల్ట్ లో గుర్తింపు
### కాంగ్రెస్ పార్టీ వీరవిధేయుడు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 25:**మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో మందమర్రికి చెందిన సింగరేణి సీనియర్ కార్మిక నేత కాంపెల్లి సమ్మయ్య కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఐ ఎన్ టి యు సి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కార్మిక నేతగా సుదీర్ఘ అనుభవం ఉండటం తదితర కారణాల వల్ల అధిష్టానం పరిశీలనలో అతని పేరు ముందంజలో ఉన్నదని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టినదని.ఈ నెల 17 వరకు ఆశావాదులు దరఖాస్తు చేసుకున్నారని. ఈ దరఖాస్తులను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐ సి సి ఇంచార్జీ శ్రీమతి మీనాక్షీ నటరాజన్ లు పరిశీలిస్తున్నారని అన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి అర్హతలకు ఈ సారి ఆ పార్టీ అధిష్టానం పలు నిబంధనలు విధించిందని తెలిపారు. ఐఎన్ టియుసి కేంద్ర ఉపాధ్యక్షునిగా బెల్లంపల్లి రీజియన్ లో సమ్మయ్యకు విస్తృత పరిచయాలున్నాయి. ఇది కూడా ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.

జిల్లాలో నలుమూలలున్న కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొనిపోయే నాయకుడు సమ్మయ్య అని అన్నారు. కాంపెల్లి సమ్మయ్యకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావాలని ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏకల సత్యనారాయణ, ఆరకొండ ఆంజనేయులు మందమర్రి ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నూనె సాంబయ్య కేకేఓసి ఫిట్ సెక్రెటరీ, డి మల్లికార్జున్ కేకే ఓ సి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, జే నరసింహారెడ్డి ఐ ఎన్ టి సి నాయకులు, వీళ్లు ఏఐసీసీ ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇక జేసీ పదవుల్లేవ్

హైదరాబాద్, అక్టోబరు 25, తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు జిల్లాల్లో కలెక్టర్లకు సహాయకులుగా ఉంటూ వస్తున్న జాయింట్ కలెక్టర్ పదవిని రేవంత్ సర్కారు రద్దు చేసింది. వారిని ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్లుగా మార్చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై తెలంగాణలో జేసీ అనే పదవి ఇకపై కనిపించదు. పాలనలో వెసులుబాటు కోసం జేసీలను ప్రవేశ పెట్టారు. అయితే ఈ పదవులను రద్దు చేసిన సర్కారు వారికి కీలక బాధ్యతలు అప్పగించింది. ఇకపై వారంతా అటవీ భూముల సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. అటవీభూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్మెంట్ పనులు చేపడతారు. 1967 ఫారెస్ట్ చట్టం ప్రకారం వీళ్లందా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో పని చేస్తారు. 1927 చట్టం ప్రకారం నియమితులయ్యే ఫారెస్టు సెటిల్మెంట్ ఆఫీసర్లు అటవీ భూములు నిర్ధారించడం, రక్షించడం, అక్కడ నివసించే వారి హక్కులను కాపాడటం, వారి భూహక్కులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం చేస్తారు. వీళ్లు అడవుల్లో తిరిగే స్వేచ్ఛ ఉంటుంది. ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ, గ్రామసభల నిర్వహణ, ఇతర అభివృద్ధి పనుల్లో భాగమై కలెక్టర్లకు సహాయంగా ఉన్న జేసీల పదవి రద్దు సంచలనంగా మారింది. ఇప్పుడు ఈ భారమంతా కలెక్టర్లపై పడుతుంది. క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణ ప్రభుత్వంతో సమన్వయం అన్నీ వాళ్లే నేరుగా పర్యవేక్షించాలి.

## బీసీ 11 కులాల ఫెడరేషన్ కార్పొరేషన్ సొసైటీలకు బడ్జెట్ మంజూరు చేయాలి.

### తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 25**తెలంగాణ బీసీ 11 కులాల ఫెడరేషన్ కార్పొరేషన్ సొసైటీకి బడ్జెట్ మంజూరు చేయాలని తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు. బెల్లపు దుర్గారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ బీసీ ఫెడరేషన్ కుల కులాల సమితి ముఖ్య నాయకుల సమావేశం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దర్మల శంకర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు బీసీలను మోసం చేస్తూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క బీసీకి న్యాయం చేయలేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు బీసీ డిక్లరేషన్ అనే కామారెడ్డిలో సభ పెట్టి బీసీలను అన్ని రంగాల్లో ఆదుకుంటామని మాట ఇచ్చి తీర అధికారంలోకి వచ్చాక బీసీ ఫెడరేషన్ కార్పొరేషన్లకు లోన్ ఇస్తానని చెప్పి దరఖాస్తులు తీసుకొని ఇప్పటివరకు మంజూరు చేయలేదని అన్నారు. బీసీలను విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అనంతరం తీర్మానాలను ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టిన ముఖ్యమైన తీర్మానాలు:–

(1) సభ్యత్వం నమోదు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ప్రారంభించినారు.

(2) 2019సం. లో బీసీ 11కులాల ఫెడరేషన్, కార్పొరేషన్లు కోఆపరేషన్ సోసైటీ లకు సబ్సిడీ దరఖాస్తు లను తీసుకొని లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వ లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపెండింగ్ లబ్ధిదారులకు సబ్సిడీ బడ్జెట్ ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు.

(3)కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్ని కల మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్ల రేషన్ లో అభయహస్తం లో బీసీ కార్పొరేషన్ అనుబంధం బీసీ ఫెడరేషన్ లు, కార్పొరేషన్లు లు సంబంధిత కోఆపరేటివ్ సొసైటీ లకు రూ. 10లక్షలు సబ్సిడీ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికార ము లో నికి వచ్చి ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. కానీ కో అప్ రేటివ్ సొసైటీ లను బీసి 11కులాల ఫెడరేషన్, కార్పొరేషన్ లను పట్టించు కోవడం లేదు. కావున ప్రభుత్వం వేంటనే బడ్జెట్ కేటాయించి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. అని తీర్మానించడం జరిగింది.

(4)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ 11కులాలు ఫెడరేషన్, కార్పొరేషన్లుల సంబంధించిన కో అప రేటివ్ సొసైటీలకు సెంట్రల్ యాక్ట్, స్టేట్ యాక్ట్ 1964కోఆపరేటివ్ యాక్ట్ బైలా ప్రకారంగా 5సంలు ఒక్క సారి ఎన్ని కలు జరగాలి. ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారిసొసైటీ లకు జరిపించ లని ప్రభుత్వను కోరినాము.

(5) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2వ సంవత్సరం కావస్తుంది. ప్రభుత్వంవచ్చిన నాటి నుండి ఆన్ లైన్ 15మంది సభ్యులు గల కోఆపరేషన్ సొసైటీ లు రిజిస్టర్ కావడం లేదు. బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం సి. సి. జి కి పెండింగ్ బిల్ చెల్లింపులు జరగనందున సిస్టమ్ కు కనెక్షన్ ఇవ్వడంలేదు. ప్రభుత్వ ము సీసీ జి కనెక్షన్ కు బకాయిలు చెల్లించి ఆన్ లైన్ ద్వారా కోఆపరేటివ్ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయించాలి అని సమావేశం తీర్మానం చేసినది.

(6) బీసీ కులాల 11ఫెడరేషన్ లు, కార్పొరేషన్ లకు వెంటనే పాలక మండలికి ఎన్ని కలు ప్రభుత్వం జరిపించాలి.

(7) కేంద్ర ప్రభుత్వం యాక్ట్ 1964చట్టం కోఆపరేటివ్ సొసైటీస్. కేంద్రప్రభుత్వం తెలంగాణ లో నీ కోఆపరేషన్ సొసైటీ లను పట్టించు కొనికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు. కేంద్ర ప్రభుత్వం సొసైటీ లకు సబ్సిడీ పథకాలు వర్తింపు చేయాలని కేంద్ర కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ధర్ముల శంకర్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి. యుఘందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొవిటి. సదా నంద చారీ కరీంనగర్ రాష్ట్ర కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ జమ్మికుంట, అంబటి. రవీందర్ రాజు కరీంనగర్ అలిపిరెడ్డి చంద్రమౌళి చైర్మన్ రాష్ట్ర ప్రణాళిక కమిటీ. కరీంనగర్ చింతల మల్లేశం అధ్యక్షులు కరీంనగర్ జిల్లాఏర్రో జు కిషన్ అధ్యక్షులు సిరిసిల్ల డా!!రామాగిరి లింగయ్య పెద్దపల్లి జిల్లా.బోనకుర్తి సాయికృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,గట్ల రమేష్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, పెద్దపల్లి )మూలమూరి రమేష్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు చొప్పదండి. గోగుల స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్రకోల రాజు జమ్మికుంట. వల్పి రెడ్డి సరోజన జమ్మికుంట బాణాల శ్రీకాంత్ హాజరయ్యారు.

## బీసీలను అవమానిస్తున్న బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

### బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాల ఫైర్



**హైదరాబాద్ అక్టోబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:**ఇంకోసారి బీసీలను రౌడీలు అంటే అగ్రకుల నాయకులకు బుద్ధి చెబుతాం అని బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాలు హెచ్చరించాయి తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అవమానించడం టిఆర్ఎస్ పార్టీ అలవాటుగా చేసుకుందని ఇందుకు నాటి ప్రొఫెసర్ జయశంకర్ నుండి మొదలుకుంటే నేటి నవీన్ యాదవ్ వరకు టిఆర్ఎస్ పార్టీ అహంకారం ఆధిపత్యంతో అవమానిస్తున్నది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ టీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 15 బీసీ సంఘాల నేతలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతుడు బిసి సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్,ఆ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ కి టికెట్ కేటాయించిందని వారు అనడాన్ని బీసీ సంఘాలుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు రాజకీయ నిరుద్యోగి ఉన్న కేసీఆర్ కు తెలంగాణ భావజాల ఉద్యమాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్ తన సొంత ఇంటి నే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, కెసిఆర్ కు రాజకీయంగా అండదండలు అందించిన టైగర్ నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య నుండి ఈటల రాజేందర్ వరకు వారిని ఉపయోగించుకుని తర్వాత అవమానకరమైన రీతిలో వ్యవహరించిన పార్టీ టిఆర్ఎస్ అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు భూ కబ్జాలకు పాల్పడి సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచి అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల పై అక్రమ కేసులు బనాయించి అందరి జీవితాలతో ఆటలాడుకునీ ఇద్దరు భార్యలతో రోడ్డుకెక్కి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని తన్నుకొని దౌర్జన్యానికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వాళ్ల దృష్టిలో మంచోడు, పేద ప్రజలకు అండగా నిలబడి అందరి కష్టసుఖాల్లో ఒకరిగా జీవించి తమ వృత్తిని నమ్ముకుని నిజాయితీగా జీవించిన బీసీ బిడ్డలైన చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన కుమారుడు నవీన్ యాదవులను మాత్రం టిఆర్ఎస్ నేత కేసిఆర్ రౌడీ షీట్ లుగా పేర్కొనడం తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలను అవమానించడమేనని, బీసీల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ దొరతనంతో కెసిఆర్ వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్, మండిపడ్డారు బీసీలపై కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు తమకున్న బీసీ వ్యతిరేక భావనతో అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ బీసీలను బట్ట కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తూ బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా బీసీలు అసెంబ్లీలో అడుగుపెట్టకుండా కుట్ర చేస్తున్నారని బీసీలంతా ఏకమై వారి కుట్రలను ఎండగట్టి ఓటు అనే ఆయుధం ద్వారా టిఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు దొంగే,దొంగ, దొంగ.. అని అరిచినట్టు అగ్రకులాలలో ఉన్న అసలైన రౌడీలు గుండాలు భూకబ్జాదారులు నేరస్తులు గురివింద గింజలగా బీసీలను రౌడీషీటర్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, బీసీలపై టిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే బీసీలే ఏకమై బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గోరి కట్టనున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు కవుల జగన్నాథం, గంగిరెడ్డుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహా, సమత యాదవ్, లచ్చయ్య గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 25 :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే పి ఎస్ ఆర్ అభిమానులు

దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సలిగంటి రాజయ్య తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అనుచరులు రాజయ్యకు 10,000/-పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమం నగదును ఆర్ జీ పీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,తాజా మాజీ సర్పంచ్ ఏళ్లపు శ్రీనివాస్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు అరేపల్లీ రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గొట్ల మహేందర్,కంది శంకర్, గెల్లి శ్రీనివాస్,గుర్రాల రమేష్,జంజిరాల పెద్దయ్య,కొప్పుల రవికిరణ్,జుల పెద్ధి రాజ్ కు అందచేశారు.

# సింగూరు ప్రాజెక్టులో యువకుడు గల్లంతు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి 25( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలో గల, సింగూర్ ప్రాజెక్టు దిగువన ఉన్న బ్రిడ్జిపై నుంచి, ఓ వ్యక్తి దూకి, గల్లంతయ్యాడు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, ఆందోల్ మండలం అక్షాన్పల్లి గ్రామానికి చెందిన, తలారి గంగారం, గురువారం సింగూర్ ప్రాజెక్టుకు వచ్చి, ప్రాజెక్టు దిగువన ఉన్న బ్రిడ్జి పైనుంచి నీటిలో దూకాడు, విషయం తెలుసుకున్న కుటుంబీకులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని, స్థానికంగా ఉన్న జాలర్లచే, గాలించిన గంగారం,ఆచూకీ తెలియలేదు, దీంతో శుక్రవారం కూడా సంఘటన స్థలంలో గాలింపు చర్యలు చేశారు, సాయంత్రం అయినప్పటికీ కూడా అతని ఆచూకీ లభ్యం కాలేదు, గంగారం కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబీకులు తెలియజేశారు, మద్యం సేవించి తాగిన మైకంలో, ప్రాజెక్టులో దూకినట్లు, అక్కడ ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు......

# ఓటు లేడికా కేడీకా











**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 అక్టోబరు 2025**జూబిలీహిల్స్ ఉప ఎన్నికలు ఇటు బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెసు మధ్య ప్రచారం పోటా పోటీగా సాగుతున్నదని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతూ, అసలుకు ఈ ఎన్నికలు లేడీ కేడీ ల మధ్య జరుగు తున్నాయని తర్జన బర్జన పడుతూ చివరకు లేడీ వైపు మొగ్గు చూపుతున్నారని, అట్టి ప్రతిష్మక ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం షేక్‌పేట్ డివిజన్‌లో పార్టీకి చెందిన మణికొండ కార్యకర్తలు భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బూత్ 24 లో నాయకులు జిషాన్, నాగరాజ్, అజయ్, సంపత్, రమేష్, శ్రీకాంత్, బిందు, అనుష, అంజలి, అశోక్, టోనీ, గోపి, శివ పాల్గొనగా 25 లో స్థానిక నాయకులు మల్లికార్జున్, రవికుమార్, నర్సింహ, ఫయాజ్, అంజి, మణికొండ నాయకులు గుట్టమీద నరేందర్, హరి, మాలాద్రి నాయుడు, యాలాల కిరణ్, ఎం. బాబురావులు, 26 లో స్థానికులు వసంత్, వాసవి, స్వప్న, పుష్ప, అంకమ్మబీ నాయకులు ప్రభు, ఆరీఫ్ మహమ్మద్, సుమనళిని, దేవి ప్రియ 29 లో స్థానికులు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్ లతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, 30 లో జె.అశోక్ కుమార్, వెంకటయ్య, పి.రవీందర్, ఆర్.పరమేశ్వర్, ఎస్.మూర్తి, ఎస్.యాదగిరి, నవీన్ ఆలస్యం, శ్రీకాంత్ ఏరుపుల, జై రామ్, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు శ్రీ సీతారాం ధూళిపాళ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 25**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కార్యదర్శి కుతాడి బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్,దొడ్డే రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, నరేష్, రచ్చ రవికృష్ణ, కొక్కుల శ్రీరామ్, నాగపురి రాజు, గుండ రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి నవీన్, కె .వంశి, పెద్ది సంతోష్, జీడి రాజు, దొడ్డే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీధ హాస్పిటల్ సీజ్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** నియోజకవర్గంలోని పుల్కల్ మండల కేంద్రంలో, శ్రీధ హాస్పిటల్ ని , శుక్రవారం జిల్లా (డీఎంహెచ్ఓ ) నాగనిర్మల, సీజ్ చేశారు, మండల కేంద్రంలో అనుమతులు లేకుండా, శ్రీధ హాస్పిటల్ నడుపుతున్నారని, పక్కా సమాచారంతో, జిల్లా (డిఎంహెచ్ఓ,) తనిఖీ చేశారు, శ్రీధ,ఆసుపత్రి బినామీ పేరుతో, రిజిస్ట్రేషన్ అయి ఉందని, ఆస్పత్రి నడిపేది మరో వ్యక్తి ఉంటుందన్నారు, గత నెల రోజులుగా, ఈ ఆసుపత్రి పై చుట్టూ ఉన్న, గ్రామాల ప్రజలు, అసహనం కూడా వ్యక్తం చేస్తున్నారు, దీనిపై పలుమార్లు ఫిర్యాదులు కూడా చేశారు, ఈ మధ్యకాలంలో, అర్హత లేని డాక్టర్ల చే వైద్యం చేస్తుండడంతో, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, వార్తా పత్రికలకు కూడా సమాచారం అందించారు, దీనిపై పలుమార్లు కథనాలు కూడా ప్రచురితం అయ్యింది , గూగుల్ లో చూసుకుంటూ వైద్యం చేస్తున్నారన్న ఆరోపణలు, గట్టిగా ఉన్నాయి, ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆకస్మిక తనిఖీ చేసి, అనుమతులు లేని శ్రీధ హాస్పిటల్ ను సీజ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పుల్కల్ సిబ్బంది ఉన్నారు.



# అలుపెరుగని పోరాటం తరువాత మోకపై గిరిధావర్ (Ri) విచారణ

- దినిని బట్టి చూస్తే ఈ సమస్య తుదకు చేరినట్టేలా ఉంది..!
- తనుగుల గ్రామ దళిత కాలనీ వాసులు వెల్లడి
- తొందరగా కాలనీ పేరు మీద పట్టా చేయాలాని విజ్ఞప్తి




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 25** ధరణి రాకతో దళితుల భూమి అక్రమానికి గుర్రై దాంతో అలుపెరుగక గత రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నా పోరాటం దాదాపు తుదకు చేరినట్టేనని,కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం, తనుగుల గ్రామానికి చెందిన దళిత కాలనీ వాసులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మీడియాతో మాట్లాడుతూ ధరణి రాకతో సర్వేనెంబర్ 169/%ఝ% లో ఉన్న 2.31 గుంటల తమ ఇడ్ల స్థలాల భూమిని అప్పటికి బిఆర్ఎస్ నాయకుల ప్రోత్బలంతో తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య కు అక్రమంగా పట్టా చేయించారన్నారు. దీనిని తాము గమంచి ఈ సమస్య పరిష్కారానికై అప్పటి నుండి ఇప్పటికి వరకు అలుపెరుగక పోరాడుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతలోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి,భూ భారతి పోర్టల్ ను ప్రవేశ ప్రవేశపెట్టారన్నారు. అందులోనే సాదాబై నామాల పరిష్కారం కూడా భూభారతిలో పరిష్కారం చేస్తామని చెప్పడంతో తమకెంతో ఉత్సాహం వచ్చిందన్నారు. దాంతో తాము తమ భూ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే, నేడు జమ్మికుంట మండల ఎమ్మార్వో వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మోకపై గిరిధావర్ (Ri) వచ్చి విచారణ చేశారు. కాగా దినిని బట్టి చూస్తే దాదాపు ఈ సమస్య తుదకు చేరినట్టేనని అన్నారు. ఇంకా తొందరగా,తమ కాలనీ పేరు మీద ఆ ఆ ఇండ్ల స్థలాల భూమిని పట్టా చేయాలాని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈవో.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన గరీమ అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజస్వామి దేవస్థానం ఈవో ఎల్ .రమాదేవి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. శనివారం రోజున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ను ఈవో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆలయ అర్చకులు ఇంచార్జ్ కలెక్టర్ కు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈవో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కు సవివరంగా వివరించారు.

# బస్సు ప్రమాదంపై కొనసాగుతున్న దర్యాప్తు

కర్నూలు టేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేసారు. దర్యాప్తులో భాగంగా బైక్ నడిపిన శివశంకర్ తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రి స్వామి ఏ నానిగా గుర్తించారు. ప్రాథమిక విచారణలో తేలిన వివరాల ప్రకారం, శివశంకర్, ఎర్రి స్వామి ఇద్దరూ లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి తర్వాత సుమారు 2 గంటల సమయంలో తుగ్గలి దిశగా బయలుదేరారు. ఎర్రి స్వామిని వదిలి తిరిగి రావడం కోసం శివశంకర్ బయలుదేరినట్లు తెలిసింది. బైక్ (పల్సర్) ద్వారా ప్రయాణిస్తున్న వీరు కియా షోరూం సమీపంలోని ఊఖ పెట్రోల్ బంక్ వద్ద రాత్రి 2.24 గంటలకు రూ.300 విలువైన పెట్రోల్ నింపి తిరిగి బయలుదేరారు. బయలుదేరిన కొద్ది సేపటికే చిన్న టేకూరు సమీపంలో బైక్ స్కిడ్ అవడంతో రోడ్డు కుడివైపున ఉన్న డివైడర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక కూర్చున్న ఎర్రి స్వామి ఏ నాని స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు. ప్రమాద స్థలంలో శివశంకర్కు సహాయం చేయడానికి ప్రయత్నించిన ఎర్రి స్వామి బైక్ను రోడ్డుపైనుంచి తీయబోయే సమయంలో, అక్కడికి వచ్చిన ఒక బస్సు బైక్ను ఢీకొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో భయపడిన ఎర్రి స్వామి అక్కడినుంచి తన స్వగ్రామమైన తుగ్గలికి వెళ్లిపోయాడని పోలీసులు నిర్ధారించారు. తదుపరి విచారణ కొనసాగుతోందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు

# తెలంగాణ నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎన్నిక






**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మంతెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులను రాష్ట్ర కమిటి శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకుంది ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన నంద్యాల నరసింహరావు కార్యదర్శిగా రావులపాటి శ్రీనివాస్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరసింహరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లాలో నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఆహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు.అదే విధంగా ఇతర కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో జిల్లా మహసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు అభినందించారు

# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాం

**- బాలిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రణవ్.**

**- బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు..**

**- ఓటు చోరీపై ఎలక్షన్ కమిషన్ కౌశిక్ రెడ్డి చంప చెళ్లుమనిపించింది.**

**- కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్.**




**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 25** శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగాతీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం నీచమైన రాజకీయమని,అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని,ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని ఇది సిగ్గు చేటని అన్నారు.కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారులతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు.

ఓటు చోరీపై అసత్యపు ప్రచారాలు మానుకో కౌశిక్ రెడ్డి...ప్రణవ్

ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చిందని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని అన్నారు.

# సర్వజ్ఞ లో ఘనంగా పోషకాహార దినోత్సవం




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని వీడీఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాలలో శనివారం పోషకాహార దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ వేడుకల్లో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు చిన్నారులు వివిధ రకాల పోషక విలువలున్న ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు




ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోషకాహారాల యొక్క ప్రాముఖ్యత విశిష్టత గురించి వివరించారు ముఖ్యంగా చిన్నారులు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలియజేశారు మంచి పోషకాహారం అనేది శరీరానికి ఇంధనం లాంటిది జంక్ ఫుడ్కు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం తెలివితేటలు వృద్ధి చెందుతాయి అని ఉద్ఘాటించారు పిల్లల సరైన ఎదుగుదలకు భవిష్యత్తులో వ్యాధులను ఎదుర్కోవడానికి బలం ఇచ్చేది కేవలం సమతుల్య ఆహారం మాత్రమే అని తెలియజేశారు పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను మెచ్చుకున్నారు మరియు వారి ప్రయత్నాలను అభినందించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు

## ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్ అక్టోబర్ 25 తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు చేశారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్మీడియట్ సిలబస్ లోనూ మార్పులు చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలియజేశారు. ఇంటర్నల్స్ కు 20 మార్కులు, ఎక్సటర్నల్ పరీక్షలుకు 80 మార్కులు అని వివరించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ బోర్డులో సైన్స్ సిలబస్ లోమ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ లో మార్పులు చేశామని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్, అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ లతో ఎసిఇ కోర్సు ఇంటర్ బోర్డు తీసుకొచ్చిందన్నారు.

# నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 25** హోమ్ కేర్ ప్రొడక్ట్స్ నవభారతి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మదర్ డిపోను కరీంనగర్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత్ ప్రొడక్ట్స్ అందరూ వాడాలని మిగతా ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలతో కొనుగోలుదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వీటిలో హోమ్ కేర్, కార్ కేర్, హౌస్ కీపింగ్,డిస్పోజబుల్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయని మార్కెట్లో రన్నింగ్ లో ఉన్న అన్ని ప్రొడక్ట్స్ కంటే తక్కువ ధరలకు ఎక్కువ ఆరోగ్యాన్ని, శుభ్రతను అందజేస్తుందని, కొన్ని పెద్ద కంపెనీలు పెద్దపెద్ద సిటీలలోనే అవైలబుల్ గా ఉన్నాయని, నవభారతి కంపెనీ తెలంగాణ మొత్తం చిన్న చిన్న మండలాలలో సైతం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మిగతా ప్రాడక్టుల కంటే నవ భారతి ప్రొడక్ట్స్ వన్ ప్లస్ వన్ ఆఫర్ పైన సగం ధరకే వస్తాయని పర్యావరణానికి కానీ, ఆరోగ్యానికి కానీ, హాని కలగకుండా ఈ ప్రొడక్ట్స్ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం మేకిన్ ఇండియా విధానాన్ని ఫాలో అవ్వాలని వేరే దేశం వస్తువులని వాడకుండా మన దేశంలో తయారైనటువంటి వస్తువులను వాడి ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఈ కంపెనీ నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తుందని, ఈ సంస్థ తెలంగాణ అంతా సప్లై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎం ఎల్ సీ జీవన్ రెడ్డి, దొడ్డే సుందరం, మహమ్మద్ నవీద్ భాష, పంకజ్ సింగ్ రాజ్ పుట్, నవ భారత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ తోనే విద్యార్థుల భవిష్యత్తు ఘనంగా కే యం డి సి లో ఫ్రెషర్స్ డే వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం ప్రతి విద్యార్థికి డిగ్రీలోనే తమ భవిష్యత్తును ఎంచుకొనే అవకాశం ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ స్పష్టం చేశారు శనివారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు టెన్త్ ఇంటర్ వరకే మీ తోడు ఉంటారని అదే డిగ్రీలో మీ భవిష్యత్తును







నిర్ణయించుకునేది మీరేనని చెప్పారు. డిగ్రీలో మంచి నడవడిక సక్రమమైన మార్గంలో వెళితే మీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఇందుకోసం ప్రణాళిక ప్రకారం ఎంచుకున్న లక్ష్యాన్ని చేదిస్తే విజేతలు మీరే అవుతారని కొనియాడారు. టాస్క్ మేనేజర్ టీ దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి నైపుణ్య స్కిల్స్ ను పెంపొందించుకోవాలని దీనిద్వారా ఎంతో వ్యక్తిగతంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి అన్నారు కళాశాల చైర్మన్ ఎం. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు కీర్తి తీసుకువచ్చే విధంగా ఎదగాలన్నారు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారు ఎదిగిన మాదిరిగానే ప్రస్తుతం చదువుతున్నవిద్యార్థులు కూడా ఎదగాలన్నారు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వి. రమణ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సక్రమమైన మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర, జిల్లా, మహిళ, పట్టణ కమిటీల నియామకం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్న దాన సత్రంలో రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర, జిల్లా, పట్టణ, మహిళా కమిటీలను నియమించారు. ఈ కమిటీలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా ద్వారకా శ్రీదేవి, కార్యదర్శిగా ముప్పిడి సునంద, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలుగా రామతీర్థపు మాధవి, జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా నామాల ఉమా, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలుగా కల్లూరి చందన, జిల్లా ఉపాధ్యక్షురాలుగా కొండ పావని, తోపాటు పట్టణ గౌరవాధ్యక్షులు సగ్గుపద్మ, అధ్యక్షురాలు రామతీర్థపు రమ, ఉపాధ్యక్షురాలు గోలి రమ, తో పాటు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధికార ప్రతినిధిగా ముప్పిడి శ్రీనివాస్, పట్టణ, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా 33% మహిళా రిజర్వేషన్ సాధించుటకు ప్రతి ఒక్క మహిళ కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికలలో మున్నూరు కాపు మహిళలు ముందు ఉండాలని కోరారు. త్వరలో మున్నూరు కాపు పటేల్ సంఘం గర్జన సభ నిర్వహిస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు ఇప్పపుల అజయ్, జిల్లా యూత్ అధ్యక్షులు మారం కుమార్, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, తో పాటు మహిళలు పాల్గొన్నారు.

# 27న కాన్సర్ ఉచిత వైద్య శిబిరం

## అవకాశాన్ని ఉపయోగించుకొని జాగ్రత్తలు తీసుకోండి అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ

**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం ఈనెల 27 సోమవారం ప్రముఖ విద్యాసంస్థ అభినవ్ హై స్కూల్ ఆధ్వర్యంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ మరియు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సంయుక్త సౌజన్యంతో ఖమ్మం త్రీ టౌన్ పంపింగ్ వెల్ రోడ్ అభినవ్ హై స్కూల్ ఆవరణలో జరిగే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ, కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి కోరారు వారు ఒక పత్రికా ప్రకటనలో వివరాలు తెలిపారు వైద్య శిబిరంలో నోటి క్యాన్సర్ కోసం ఓరల్ టెస్ట్ రొమ్ము కాన్సర్ టెస్ట్, క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ స్కానింగ్ పాప్ స్మియర్ టెస్ట్ గర్భాశయ స్కానింగ్ ఊపిరితిత్తుల ఎక్సరే తదితర క్యాన్సర్ టెస్ట్ లు ఉచితంగా చేస్తారు అని తెలిపారు హైదరాబాద్ నుంచి ప్రముఖ డాక్టర్లు హాజరు అయి అవసరమైన వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం నడుస్తుంది అని తెలిపారు నగర ప్రముఖులు గూడూరు సత్యనారాయణ డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ కానూరి హిమబిందు తదితరులు పాల్గొంటారని తెలిపారు మరిన్ని వివరాలకు 9949979779 7013967208 పోన్ నెంబర్లనుసంప్రదించాలని కోరారు

# రాజన్న ఆలయంలో సామూహిక కార్తిక దీపోత్సవం ప్రారంభం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేదీ: 22బి10బి2025(బుధవారం) నుండి తేదీ: 20బి11బి2025(గురువారం) వరకు సామూహిక కార్తీకదీపం ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా శనివారం రోజు సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న ఆలయంలో సేవ సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు.



కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక దీపోత్సవం ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సువాసినిల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

# ఖమ్మం మున్సిపాలిటీ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం కుంగిన స్లాబ్ పొంచి ఉన్న పెను ప్రమాదం



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఖమ్మం అధికారుల నిర్లక్ష్యం నిలువెత్తున కనిపిస్తోంది ఖమ్మం నగరంలోని శాంతినర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట రోడ్డు నెంబర్ 4 లో 2019 వ సంవత్సరం లో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వెంట ఉన్న ఇండ్లను కూల్చి వేశారు ఈ కూల్చివేతలో ఓ ఇంటి కింది భాగం ను పూర్తిగా కూల్చిన అధికారులు పై కప్పును(స్లాబ్) జేసిబి బొక్కెన్ తో కదిలియడంతో స్లాబ్ కూడా కుంగింది. అలా కుంగిన స్లాబ్ ఇప్పుడు ప్రమాదకరంగా మారింది ఆ ఇంటి పక్కనే నివసిస్తున్న నివాస ప్రజలు స్లాబ్ ఎప్పుడు కులుతుందోనని భయం గుప్పిట్లో జీవిస్తున్నారు స్లాబ్ ఒక్కసారిగా కులితే ఆర్థిక ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన కుంగిన స్లాబ్ ను పూర్తిగా నేలమట్టం చేసి తమకు ప్రాణ హాని లేకుండా చూడాలని పక్క ఇండ్ల నివాస ప్రజలు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాబ్ కుంగి ప్రాణ నష్టం జరిగిన తర్వాత అధికారులు మేలుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టి నివాస ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని చుట్టుపక్కల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారుడివిజన్ జవాన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించిన ఏమాత్రం స్పందించడం లేదని గోడు వెళ్లబుచ్చుతున్నారు ఇప్పటికైనా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి కుంగిన స్లాబ్ ఇంటిని నేలమట్టం చేయాలని కోరుతున్నారు



కెఎంసి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు

( యాకుబ్ పాష,స్థానికుడు )

స్లాబ్ కుంగి ప్రమాదకరంగా మారిందని డివిజన్ జవాన్,ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు చుట్టు పక్కల ఉన్న నివాస ప్రజలమైన మేము భయం గుప్పిట్లో జీవిస్తున్నాం.ఇకనైనా కుంగిన బిల్డింగ్ స్లాబ్ ను నేల మట్టం చేసి రక్షణ కల్పించాలి

# ఫజుల్ నగర్ గ్రామంలో వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం ఫజుల్ నగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు తన సొంత వ్యవసాయ బావిలో పడి కీసరి అనిల్ అనే యువరైతు మృతి చెందాడు. శుక్రవారం రాత్రి ఈ దుర్ఘటన జరగగా, శనివారం ఉదయం గ్రామస్తులు అతడి మృతదేహాన్ని బావి నుండి వెలికి తీశారు. వివరాల్లోకి వెళితే పాజిల్ నగర్ గ్రామానికి చెందిన కీసరి అనిల్ శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన సొంత వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాస్తూ ఆయన బావిలో జారిపడి నట్లు తెలుస్తుంది. రాత్రంతా బావిలో ఉండగా, శనివారం ఉదయం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతకగా, బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గ్రామస్తులు కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు. యువ రైతు కీసరి అనిల్ అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనిల్ కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త మృతితో భార్య పిల్లలు గుండెలు పగిలేలా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి అనాథలైన చిన్నారుల దీనగాథ స్థానికులను కలిచివేసింది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబానికి అనిల్ మరణం తీరని లోటు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు . సంఘటన స్థలానికి వేములవాడ రూరల్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# నూకలమర్రి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున నూకలమర్రి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం పండించిన రైతులకు సన్న వడ్లకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దీనితో పాటుగా దొడ్డు వరి ధాన్యమునకు కూడా మద్దతు ధర కల్పిస్తూ రైతులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా, ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధరకు వడ్లను అమ్ముకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మాజీ వేములవాడ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, మాజీ ఎంపీటీసీ బొద్దు శంకరమ్మ-రాములు, ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, వేములవాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, నూకల మరి మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, వేములవాడ కోర్టు ఏజీపీ బొద్దు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమినేని బాలు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడపల్లి అనిల్, నాయకులు నాగుల మల్లయ్య, వేములవాడ సొసైటీ ఇన్చార్జి లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్లు గుగులోతు భూలవ్వ, వీర్య నాయక్, పలువురు నాయకులు, రైతులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు

### నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి

### రాష్ట్ర ఓబిసి వైస్ ప్రెసిడెంట్ వడ్డెబోయి నరసింహారావు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పత్రికా సమావేశంలో నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వడ్డేబోయిన నరసింహారావులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలోని ఇందిరమ్మ ఇళ్ల విషయంపై వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడుకు కొన్ని సమస్యలను వివరించడం జరిగింది ప్రధాన సమస్య రాష్ట్ర ప్రభుత్వం 400 చ మీ ల పైన 600 చ మీ ల లోపల ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మనందరికీ తెలిసిందే అట్టి విషయమై ఖమ్మం నగరంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిబంధన అడ్డురావడంతో కొంతమంది నిరుపేదలు స్థలం సరిపోని నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి సమస్యగా మారింది అట్టు సమస్యని తుమ్మల యుగంధర్ గారితో చెప్పడంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి కు తెలియపరచి ఖమ్మం నగరంలో జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు లకావత్ సైదులు నాయక్ రాపర్తి శరత్ గజ్జల లక్ష్మీ వెంకన్న లు పాల్గొన్నారు



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com